ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 17, డిసెంబర్ 2025 16 పేజీలు



16వ పేజీలో...

# నేడే చివరి అంకం

7మండలాలు 168 గ్రామాలు 485 మంది సర్పంచ్ అభ్యర్థులు

1,372 పోలింగ్ కేంద్రాలు, 3,369 మంది వార్డు అభ్యర్థులు

నేటి ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్



2వ పేజీలో...

మణుగూరు మండలం, సమితిసింగారం రెవిన్యూ గ్రామ పరిధిలో వివాదాస్పందంగా మారిన సర్వే నంబర్లు 314/140 ,314/141 కి సంభందించి వాస్తవ పట్టదారులు వెలుగులోకి వచ్చారు. వాస్తవ పట్టా దారుడు కొమరం మంగయ్య కుమారుడు ,ఆయన ఇరువురు కుమార్తెలు తెలిపిన వివరాలతో ఇప్పటి వరకు సదరు సర్వే నంబర్లతో కబ్జా గురైన కంది చేను కథ మొత్తం పెద్ద కల్పన అని తేటతెల్లం అవుతుంది.

# కంది చేను కథ.. కల్పితమే

పట్టా మాదే... పరాయి పాలయ్యింది

మేమెవరికి అమ్మలేదు...

వారసులం బతికే ఉన్నాం

సర్వే నంబర్లు 314/140, 314/141కి మేమే వారసులం

మా భూమి తోగ్గుడెం లోఉంది : కొమరం గోపయ్య



పినపాక నియోజకవర్గ ప్రతినిధి ,ప్రభాతవార్త, డిసెంబర్,16

1976 నుంచి సదరు భూమికి అసైనిగా రెవిన్యూ రికార్డుల్లో ఉన్న కొమరం మంగయ్య మరణానంతరం ఆయన వారసులకు చెందాల్సిన పట్టా హక్కులు పరాయి పాలయ్యాయి. మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామంలో ఉండాల్సిన భూమిని కొమరం మంగయ్య కుటుంబం తో ఏ సంబంధం వ్యక్తులు ఇటీవల సదరు పట్టా హక్కులు కబ్జా చేశారు. 2016 వరకు మంగయ్య పేరిట 1బి రికార్డ్ ఉన్నప్పటికీ వారి కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా,ఎటువంటి విచారణ జరపకుండా రెవిన్యూ అధికారులు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన ధరణి పోర్టల్ లో కొత్త వ్యక్తిని పట్టాదారు విభాగంలో చేర్చి పాసు పుస్తకాలు ఇచ్చేశారు. లక్షల రూపాయలు చేతులు

## తెలంగాణను నెంబర్ వన్‌గా చేయడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఓటెయ్యని వారిని కూడా కలుపుకుపోయి గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

గ్రామాల్లో విద్య వైద్య ఆరోగ్యం పై సర్పంచులు దృష్టి సారించాలి!!

సర్పంచుల అభినందన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మధిర డిసెంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు విజన్ 2047 తో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిర లో ఆయన పర్యటించారు. మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో

2వ పేజీలో...







2వ పేజీలో...

## పోలీసుల అదుపులో..

# మావోయిస్టులు

అసిఫాబాద్ జిల్లాలో ఘటన

డివిజన్ కమిటి సభ్యుడు ప్రశాంత్ ఆలియాస్ రవి

మరో 14 మంది సభ్యులు

చర్ల, ప్రభాతవార్త

చర్ల,అసిఫాబాద్ జిల్లా సిర్పూజ్ ( యు) మండలంలో ఓ ఇంట్లో గత కొంతకాలంగా రహస్యంగా తలదాచుకున్న మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మావోయిస్టులు ఓఇంటిని హెల్టర్ జోన్ ఏర్పాటు చేసుకొని ఉన్నారన్న సమాచారం మేరకు

## కంది చేను కథ కల్పితమే

(మొదటి పేజీ తరువాయి..)

మారిన ఈ అక్రమ పట్టా కోసం పరిధులు దాటి వ్యవహరించిన రెవిన్యూ అధికారులు సర్వే నంబర్ భూమి ఉండాల్సిన చోటును కూడా మార్చేసి మరింత పాపమ్ మూటకట్టుకున్నారు. ప్రభుత్వ అవసరాల కోసం సర్వే,ఫెన్సింగ్ లతో పంచనామా చేసి తమ కబ్జాలోకి స్వాధీనం చేసుకున్న భూమిని దొంగ పట్టపొందిన వ్యక్తులు దరఖాస్తు చేయకుండానే అప్పగించారు. ఈ క్రమంలో తమ విధులను మరిచిన మణుగూరు రెవిన్యూ అధికారులు సదరు ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో పట్టా పొందిన వ్యక్తులు దుక్కిదున్ని కంది చల్లినా కేసులు పెట్టడానికి కూడా ముందుకు రాలేదు సరికదా సాక్షాత్తు ప్రభుత్వ ఖర్చులతో పెన్సింగ్ వేయబడ్డ భూమిలో రియల్ వ్యాపారం జరుగుతున్న చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ భూమికి తప్పుడు పట్ట ఇచ్చారు, భూమి అమ్ముకుంటున్నారు అని ఎవరు పిర్యాదు చేసినా హైకోర్ట్ ఆదేశాలు ఉన్నాయ్ ...మమ్మల్ని ఏం చేయమంటారు అన్న సమాధానం మినహా గత అధికారుల తప్పుల్ని సరి చేస్తే తమకు ఒరిగేదేమీ లేదు కదా అంటూ వెనకటి అధికారుల తప్పులకు వెన్నుకాస్తూ వస్తున్నారు. ఇటీవలే సదరు భూమిలోనే ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో సదరు కబ్జాలో ఉన్న భూమి తమదే అని ప్రకటించిన రెవిన్యూ అధికారులు, తప్పుడు పట్టా జారీ విషయంలో గట్టిగా నోరు మెదపడం లేదు సరికదా చర్యల కు వెనుకాడటం పై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదంతా ఒకెత్తు అయితే తాజాగా కొమరం మంగయ్య కుమారుడు గోపయ్య,ఆయన కూతుర్లు, ఇమ్మడి చుక్కమ్మ, కురసం ఈశ్వరమ్మ లు తమ తండ్రి పేరిట రికార్డుల్లో ఉండాల్సిన సర్వే నంబర్లు తమకు మార్పిడి జరగక పోగా తమ కుటుంబం తో ఎటువంటి సంబంధం లేని వీరమ్మకు ఎలా మారిందో అధికారులు తేల్చాలంటున్నారు. మంగయ్య వారసుడు గోపయ్య మంగళవారం ప్రభాతవార్త తో తమ గోడు వెలిబుచ్చారు. మణుగూరు రెవిన్యూ కార్యాలయంలో ధరణి కుంభకోణాలు కుప్పలు తెప్పలుగా స్పష్టమైన ఆధారాలతో వెలుగు చూస్తున్నప్పటికి ఒక్క చర్య కూడా తీసుకున్న దాఖలాలు లేకపోవటం అధికారుల నిద్రలేమికి అద్దం పడుతోంది. ఒక దొంగ పట్టాతో రెవిన్యూ శాఖను ముప్పుతిప్పలు పెడుతూ కోర్టును తప్పుదోవ పట్టించి ,వారి తప్పులు వారికే వేలెత్తి చూపి బ్లాక్ మెయిల్ చేస్తూ కబ్జా భూములతో కోట్ల రూపాయల రియల్ వ్యాపారం చేస్తున్న దళారులపై చర్యలకోసం వాస్తవాలు చెపుతూ కౌంటర్ వేయకుండా కాలయాపన చేస్తుంది ఏ స్వలాభం కోసమో అర్థం కావటం లేదు. వాస్తవ పట్టదారులు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఇకనైనా అధికారులు మేల్కొని మంగయ్య కుటుంబానికి న్యాయం చేసి వారికి పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

**మా పట్టా హక్కులు కబ్జా కు గురయ్యాయి : కొమరం గోపయ్య**



మా పట్టా హక్కులు కబ్జా కు గురయ్యాయి. మా నాన్నగారి పేరిట ఉన్న 314/140 , 324/141 లలో 4ఎకరాల 6 గుంటలకు పట్టా ఉంది.ఇప్పుడు ఆ నంబర్లతో కొమరం వీరమ్మ ఎలా పట్టా పొందిందో మాకు అర్థం కావటం లేదు. నాకు ఇద్దరు చెల్లెల్లు,5గురు కూతుర్లు ఉన్నారు వీరెవరి కి కాకుండా,మా కుటుంబానికి ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా పట్టా మార్పిడి ఎలా జరిగిందో అధికారులు చెప్పాలి. మా భూమి తోగ్గుడెం లో ఉంది. ఇప్పుడు మా పట్టా నంబర్ల తో ముత్యాలమ్మ నగర్ లో కబ్జా ఎలా జరిగిందో మాకు తెలియదు. కలెక్టర్ ఈ దొంగ పట్టా పై స్పందించాలి మా నంబర్లు మాకు ఇప్పించాలి. తప్పుడు పత్రాలతో జారీ అయిన దొంగ పట్టా రద్దు చేయాలి.సంభదిత అధికారులు,కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి.

## పాలీసుల అదుపులో మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి..)

ఏఎస్పీ చిత్తరంజన్ నేతృత్వంలో పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ పోలీసులు ఆ ఇంటిని చుట్టిముట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో డివిజన్ కమిటి సభ్యుడు ప్రశాంత్ !!రవితోపాటు మరో ముగ్గురు కీలక చేతలు ఉన్నట్లు తెలిసింది.పోలీసుల అదుపులో ఉన్నవారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నట్లు తెలిసింది.ఏకే47తోపాటు రెండు నిన్సాస్ రైఫిల్ మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.కాగా పోలీసుల అదుపులో ఉన్నవారిని హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది.పోలీసుల అదుపులో ఉన్నవారిపై జిల్లా పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చెయ్యలేదు.

## ఓటేద్దాం రారండి..!

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పంచాయతీ ఎన్నికల్లో చివరి దశ మూడో విడత కీలక సమరం నేడు బుధవారం జరుగనుంది. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పోలింగ్, కౌంటింగ్ జరుగనుంది. అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఇక గ్రామాల్లో నేటితో ఎన్నికల సందడికి తెరపడనుంది. మొదటి, రెండవ విడతలలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా అధికార యంత్రంగం ప్రత్యేక కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పంచాయతీ పోరు రసవత్తరంగా మారింది. మూడవ విడతలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గం కాటారం సబ్ సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్‌రావు మండలాల్లోని 81 గ్రామ పంచాయతీలకు పోలీంగ్, కౌటింగ్ జరుగనుంది. కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు, మహాముత్తారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు, మహదేవపూర్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు, మల్హర్‌రావు మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు పోలీంగ్ జరుగనుంది. కాగా కాటారం మండలంలకు 210 పోలీంగ్ స్టేషన్‌లు, మహదేవపూర్‌కు 162, మహాముత్తారంకు 196, మల్హర్‌రావు మండలానికి 128 పోలీంగ్ స్టేషన్‌లకు అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 4 మండలాల్లో 696 పోలీంగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కాటారం మండలంలో 30,785 ఓటర్లు, మహదేవపూర్ మండలంలో 25,434 మంది ఓటర్లు, మహాముత్తారంలో 20,286 ఓటర్లు, మల్హర్‌రావు మండలంలో 21,547మంది ఓటర్లు ఓటు వేయనున్నట్లు తెలిపారు. కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలుండగా సర్పంచ్‌లు ఏ ఒక్కటి కూడా ఏకగ్రీవం కాలేదు. మండలం మొత్తం 106మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో తలపడనున్నారు. వార్డు సభ్యులు కాటారం మండలంలో 47మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. అందులో శీరాపూర్, ధర్మసాగర్ పంచాయతీల్లో వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మహాముత్తారం మండలంలో 93మంది సర్పంచ్ బరిలో ఉండగా స్థంభంపల్లి(పీకే) పంచాయతీతో పాటు మొత్తం ఎనిమిది వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో స్థంభంపల్లి(పీకే) సర్పంచ్‌గా చీపురు రాజక్కకు ఏకగ్రీవ అయ్యింది. వార్డు స్థానాల్లో 39 ఏకగ్రీవం అయ్యాయి. మండలంలో 148 వార్డు స్థానాలకు గాను 388మంది బరిలో ఉన్నారు. మహదేవపూర్ మండలంలో 18గ్రామ పంచాయతీలకు 56 మంది సర్పంచ్ అభ్యర్థులు, 157 వార్డు స్థానాల్లో 333మంది బరిలో నిలిచారు. కాగా 14 వార్డు స్థానాలు మాత్రం ఏకగ్రీవం అయ్యాయి. మల్హర్‌రావు మండలంలో సర్పంచ్‌కి 42మంది, 162 వార్డు స్థానాల్లో 237 మంది పోటీలో నిలిచారు. దుబ్బపేట, చిన్నతూండ్ల పంచాయతీలు, 26 వార్డు స్థానాలు మల్హర్‌రావు మండలంలో ఏకగ్రీవంగా నిలిచాయి.

## తెలంగాణను నెంబర్ వన్‌గా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన సర్పంచుల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన సర్పంచ్లను వార్డు సభ్యులను పేరుపేరునా అభినందించిన ఆయన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి రంగాల్లో తెలంగాణను అగ్ర భాగాన్ని నిలిపేందుకు ప్రత్యేకమైన విజన్ తో పనిచేయడం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వేదికగా తెలంగాణను ఎంపిక చేసుకోవడం ప్రజా ప్రభుత్వ పాలన తీరుకు నిదర్శనం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను, 93 లక్షల పేద కుటుంబాలకు సన్నబియ్యాన్ని అందిస్తున్నదని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు రూ. 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందన్నారు. ఆర్టీసీ లో బస్సులను ఏర్పాటు చేసుకునేందుకు, ప్రత్యేక పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం మహిళలకు అవకాశాలు కల్పించి కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా చేసేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. సొంతింటి కలను సహకారం చేసేందుకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని అన్నారు.సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగాయని అన్నారు. రెండు విడతల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వ పాలనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించడం జరిగిందని, దీని ద్వారా ప్రజలు మరింత బాధ్యతను ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ప్రభుత్వంపై ఉంచారని అన్నారు. గ్రామాలలో గెలిచిన సర్పంచులు బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించాలని ఓటేసిన వారిని అందరిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ పంచేందుకు కృషి చేయాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దాలనీ సర్పంచ్లను కోరారు. ప్రత్యేకించి విద్య వైద్య ఆరోగ్యం పారిశుధ్యం పై దృష్టి సారించాలని పల్లెలు గ్రామాలు మోలికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలందరి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఇదే క్రమంలో ప్రతి గ్రామ పంచాయతీకి నిధులను కేటాయించడం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు న్యూస్ సత్యనారాయణ గౌడ్, హస్తకళల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,మండల కమిటీలు అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ముఖ్య నాయకులు మండలాలలో గెలిచిన సర్పంచ్ లు వార్డు సభ్యులు, గ్రామాల కాంగ్రెస్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి పోలింగ్ - కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. నేడు (బుధవారం) జరిగే గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్‌లో సరిచూసుకోవాలన్నారు.ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతీఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు.రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేశారో పరిశీలించి అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్‌తో పాటు పోలింగ్‌కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు.పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్‌తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరించాలన్నారు.పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.



# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు : సిపి సునీల్ దత్

కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు సమన్వయం పాటించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు, రాజకీయ



నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆరు మండలాలకు ఎనిమిది మంది ఏసీపీలు, 20 సిఐలు, 87 మంది ఎస్సైలు, 17 వందల మంది సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు, 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 78 రూట్ మొబైల్ పార్టీలు, 15 ఎఫ్ఎస్టీ బృందాలు, 30 ఎస్ఎస్టీ బృందాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నాయని, అన్నారు. సమస్యలను సృష్టించే వారిని ముందస్తు బైండోవర్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సిఐ ఎన్ సాగర్ ఎస్సై బైరు గోపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లను అభినందించిన పువ్వాల

కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :



తాళ్లగూడెం, టేకుల తండా పంచాయతీలలో విజయం సాధిం చిన నూతన సర్పంచ్ లు లకావత్ సునీ త, జరపల రెడ్డి లను మాజీ డిసిసి అధ్య క్షులు పువ్వాల దుర్గాప్రసాద్ మంగళవా రం అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మద్దినేని నరసింహా రావు, నల్లమోతు రవి, నల్లమోతు వెంకట నరసయ్య, ఏపూరి పెద్ద మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడిలతో శబరి కి తరలిన అయ్యప్ప భక్తులు



కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

41 రోజులు కఠోర దీక్ష చేసిన అయ్యప్ప దీక్షా స్వాములు మంగళవారం శబరిమలై కి తరలి వెళ్లారు. కామేపల్లి, గోపాలపురం, రామకృష్ణాపురం, కొర్ర తండా, పెద్దలచ్చ తండా కు చెందిన సుమారు వంద మం దికి పైగా అయ్యప్ప స్వాములు ఇరుము ళ్ళు కట్టించుకొని శబరిమలై వెళ్లారు. వివిధ దేవాలయాల్లో గురు స్వాములు భూక్య సామ్య స్వామి, మొం డ్రు పుల్లయ్య గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం తదితర గురు స్వాములచే ఇరుముడులు కట్టించుకొని తరలి వెళ్లారు. దీంతో గ్రామం అయ్యప్ప నామస్మరణంతో మార్మోగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏవో

కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



మండల వ్యవసాయ శాఖ అధి కారి బి.తారా దేవి మంగళవారం కామేపల్లి, కొత్త లింగాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ధాన్యాన్ని తూర్పార ప ట్టుకుని ,కనీస నాణ్యత ప్రమాణాలు పా టించి 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబె ట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధా న్యాన్ని అమ్ముకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్య వసాయ విస్తరణ అధికారులు పి.వేధిత, బి.జగదీశ్వర్, రైతులు ముత్తబోయిన రా మ్మూర్తి, పర్షియా, జరపల బద్రు, ప్రసాద్, జరపాలా భాస్కర్, గుగులోత్ నరేష్ షేక్ దస్తగిరి పాల్గొన్నారు.

## 21 ఏళ్లకే ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన అజ్మీర అఖిల్

కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయతీలో 21 ఏళ్లకే ఉన్న త విద్యావంతుడైన యువకుడు అజ్మీర అఖిల్ ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యారు. మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్, మాజీ ఎంపీటీసీ అజ్మీర చిన్ని దంపతుల కు మారుడు అఖిల్ ఐదో వార్డులో వార్డు మెంబర్ గా ఎన్నికయ్యారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అఖిల్ ను కాంగ్రెస్ పార్టీ బలపరచగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పై నాలుగు ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. తొలిసారి ఎన్నికల బరిలో అ ఖిల్ నిలిచి గెలుపొందారు.

## సాగర్ కాలువలో పడి యువ రైతు మృతి

కొణిజర్ల డిసెంబర్ 16 ప్రభాత వార్త :



ప్రమాదవశాత్తు సాగర ప్రధాన కాలంలో పడి ఓ యువ రైతు మృతి చెందిన దురదృష్టకర సంఘ టన మండల పరిధిలోని ఎల్లన్న నగర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం. గ్రామానికి చెందిన వల్లెపు నరసింహారావు(వయసు 38) అనే యువరైతు విద్యుత్ మోటరుతో మొక్కజొన్నకు నీళ్లు పెట్టే ప్రయత్నంలో సర్వీస్ వైరుతో మోటరుకు విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో సర్వీస్ వైరు కాళ్లకు చుట్టుకుని ప్రమాదం శాత్తు సాగరు కాలవలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి గౌతమ్ చైతన్య శశి అనే ముగ్గురు పిల్లలున్నారు. నరసింహారావు మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

### కారుతో ఢీ కొట్టిన ప్రియదర్శిని కళాశాల డైరెక్టర్

### న్యాయం కోసం మృతదేహంతో బంధువుల ఆందోళన

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం సమీపంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ ఆఫీస్ వద్ద హెచ్పి గ్యాస్ గోడౌన్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న ఒక వ్యక్తిని కారు ఢీకొనగా అతను అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు... ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది అయితే కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని ప్రియదర్శిని డిగ్రీ పీజీ కళాశాల




డైరెక్టర్ చలపతిరావు కారు నడుపుతూ సంగయ్య (46) అనే వ్యక్తిని ఢీకొట్టడం... ఈ ప్రమాదంలో సంగయ్య కిందపడగా కారు టైరు అతనిపైనుండి వెళ్ళింది. దీంతో సదరు వ్యక్తి మృతి చెందాడు. మృతదేహానికి మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోలీసులు బంధువులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు బంధువులు అందరూ కలిసి మృతదేహాన్ని ప్రియదర్శిని కళాశాల ఎదుట ఉంచి ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని విచక్షణారహితంగా కారు నడిపిన కళాశాల డైరెక్టర్ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తమకు పరిహారం అందించాలని పోలీసులు పక్షపాతం చూపించవద్దని నినాదాలు చేశారు. సుమారు రెండు గంటల పాటు ఈ ఆందోళన జరగడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేయగా ఎవరు వినిపించుకోలేదు. దీంతో కొత్తగూడెం డిఎస్పీ అక్కడికి చేరుకొని రెండు రోజుల సమయం ఇవ్వాలని, మీకు అండగా మేము ఉంటామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన వినిపించారు.

ప్రియదర్శిని కాలేజ్ డైరెక్టర్ పై కేసు నమోదు

కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ఉన్న ప్రియదర్శిని డిగ్రీ పీజీ కళాశాల డైరెక్టర్ చలపతిరావుపై కేసు నమోదు చేయడం జరిగిందని చుంచుపల్లి ఎస్సై రవి తెలిపారు. మృతుడి కుమార్తె సంఘవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాము విచారణ జరిపి ప్రమాదానికి కారణమైన కారణం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లామని అన్నారు. మృతుడు నడుచుకుంటూ వెళ్తుంటే తెలియక కారుతో ఢీకొట్టగా అతను కిందపడ్డాడని కారు అతని మీదికి ఎక్కడంతో తీవ్ర రక్తస్రావమైందన్నారు ప్రాణాలతో ఉన్నాడని అంబులెన్స్ లో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని అన్నారు కారును సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించామని చెప్పారు.

## నేరాలు-దారుణాలు



## కాంగ్రెస్ పార్టీలో చేరిన నూతన బిఆర్ఎస్ వార్డు సభ్యురాలు నాగమణి



కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో నూతనంగా గెలుపొందిన బి ఆర్ఎస్ వార్డు సభ్యురాలు అజ్మీర నాగ మణి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. పాతలిం గాల గ్రామంలో గోపాల్ రె డ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజ ల నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆమెను సాదరంగా ఆహ్వానించారు,

## పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తత అవసరం



ఏన్కూరు, డిసెంబర్ 16, ప్రభాత వార్త

:మూడోవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అడిషనల్ డిసిపి రామాను జం ఆదేశించారు. ాంతియుతం ఎన్నికలే లక్ష్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా బాధ్యతలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతి పోలీస్ అధికారి స మ న్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నా రు. సర్పంచ్..వార్డు మెంబర్ల పోలింగ్ ఓట్లు లెక్కింపు సమయంలో పోలీస్ అధి కారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు వచ్చి వెళ్లే మార్గాలలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమ పద్ధతిలో ఉంచాలని ఆయన సూచించారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు..లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే..వెంటనే ఉన్నత అధికారులకు సమాచారాన్ని కచ్చితంగా అందించాలని..వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన స్పష్టం చేశారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలు అయిన.. గార్లఒడ్డు..భగవాన్ నా యక్ తండా..నూ కాలంపాడు..రేపల్లెవాడ.. తమ్మారా వుపేట.. ఎర్రబోడు తం డా..రాయమాదారం..సూర్య తండా..భద్రుతండా..తూతక్క లింగన్నపేట..బు రద రాఘవపురం.. కోదండరాంపురం గ్రామాలలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. .ఈ కార్యక్రమంలో సిఐలు చిట్టిబాబు, శ్రీనివాస్, ఏన్కూరు ఎస్ఐ సంధ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాలకు విస్తృతమైన ఏర్పాట్లు

కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా బుధవారం 35 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలు ఉండగా ఆరు గ్రామపంచాయతీలకు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో 35 పంచాయతీలకు అధికారులు పోలింగ్ ఏర్పాట్లు చేశారు 252 పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికల నిర్వహించనున్నారు ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృతమైన ఏర్పాటు చేశామని తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 820 మంది పోలింగ్ సిబ్బంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది చర్యలు తీసుకున్నామన్నారు . ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భోజన వసతి ఇతర ఏర్పాట్లు చేశామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా నడిచేందుకు పోటీ చేసే అభ్యర్థులు పోలింగ్ సిబ్బందికి సహకరించాలని కోరారు. పోలింగ్ ముగిసిన వెంటనే సాయంకాలం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమై ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పర్యవేక్షణకు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

# విద్యను బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు చేపట్టాం


**-ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోని గిరిజన పిల్లల విద్యాభ్యాసం మెరుగుపడేలా చూడాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

చర్ల,ప్రభాతవార్త :

గిరిజన చిన్నారుల విద్యను పునాది నుండే బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోని గిరిజన పిల్లల విద్యాభ్యాసం మెరుగుపడేలా పిల్లలకు అర్థమయ్యేలా చక్కటి విద్యా బోధన చేసి చిన్నారులు రాసే పదాలు తప్పులు లేకుండా క్రమ పద్ధతిలో రాసేలా చర్యలు తీసుకోవాలని, ఉద్దీపకం టు వర్క్ బుక్ లోని పదాలు చిన్నారులు సొంతంగా రాసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేసినందుకు వారిని అభినందించడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని గ్రామాలైన వద్దిపేట, ఉంజుపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేకంగా ఉపాధ్యాయుని పాత్ర పోషించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు అధికారుల యొక్క పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు, చతుర్వేద పదాలు, గణితంలోని కూడికలు తీసివేతలు, ఇంగ్లీషు సంబంధించిన పదాలు పిల్లలను అడిగిన వెంటనే బోర్డుపై రాయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, చాలావరకు గిరిజన చిన్నారులు వర్క్ బుక్ లోని అంశాలు అర్థం చేసుకొని చదవడం, రాయడం చేస్తున్నారని, ఇంకా ఎవరైనా పిల్లలు వర్క్ బుక్కులోని అంశాలు అర్థం చేసుకోవడంలో వెనుకబడి ఉంటే సంబంధిత ఉపాధ్యాయులు వారిపై దృష్టి పెట్టి ప్రత్యేకంగా రాయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సంబంధిత ఎస్సిఆర్పీలు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలలను ప్రతిరోజు పర్యవేక్షి ంచాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ఏ పాఠశాలలో అయితే సక్రమంగా జరగడం లేదో గమనించి ఆ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతిరోజు గిరిజన చిన్నారులకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ఉపాధ్యాయులు బోధించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం చర్ల నుండి పూసుగుప్ప రోడ్డు మార్గంలోని రొట్టెటి వాగు బ్రిడ్జి నిర్మాణం రూ.4 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులను పరిశీలించి నిర్మాణం పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని, సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలా చూసి గిరిజనుల రాకపోకలకు తొందరగా వెసులుబాటు కల్పించేలా కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు చేయించి సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ టి ఏ శ్రీనివాస్, ఎస్ సి ఆర్ పి జయ ప్రకాష్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.








## ముక్కోటికి ఉత్సవాలకు రండి

**-ప్రముఖులకు ఆహ్వానపత్రం అందజేసిన భద్రాద్రి దేవస్థానం ఈవో**

భద్రాచలం,ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జరిగే ఉత్తరద్వార దర్శనం, తెప్పోత్సవంకు రండి .. అంటూ దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు జిల్లా న్యాయమూర్తి, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లకు ఆహ్వానపత్రికలను అందజేశారు. ముందుగా శాలువాతో సన్మానించగా … వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆహ్వానపత్రికతో పాటు శ్రీస్వామి వారి మహాలడ్డూ ప్రసాదాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల విద్యాభ్యాసం బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ముందస్తుగా క్రమబద్ధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి**

**-తహసిల్దార్ కార్యాలయం నిర్వహణ అభినందనీయం**

**-భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట**

భద్రాచలం,ప్రభాతవార్త :

కేజీబీవీ లలో చదివే గిరిజన విద్యార్థినిల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉపాధ్యాయినీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి చదివే విద్యార్థినిలను ఐఐటిజేఈఈ మరియు నీట్ ఎంట్రన్స్ పరీక్షలు రాసేలా విద్యార్థినిలకు ప్రేరేపించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ముందస్తుగా క్రమబద్ధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ విద్యార్థినిలకు సూచించారు. మంగళవారం దుమ్ముగూడెం మరియు చర్ల మండలంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలు మరియు బోధన సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కేజీబీవిల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది, తాగునీటి సౌకర్యాలు, టాయిలెట్ బ్లాకులను తనిఖీ చేసి విద్యార్థినిలకు వండిన ఆ ఎ ె ం ా ని విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు ప్రభుత్వం నూతనంగా మెనూ ప్రకారం ప్రతిరోజు అల్పాహారం దగ్గర నుండి రాత్రి భోజనం వరకు సక్రమంగా వంట చేసి వడ్డించాలని, వంట సిబ్బంది పరిశుభ్రతతో పాటు వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలు తినే ముందు ఉపాధ్యాయులు సిబ్బంది ముందుగా భోజనం చేసిన తర్వాతనే పిల్లలకు వడ్డించాలని అన్నారు. అలాగే విద్యార్థినిల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థినిల ఆరోగ్యంతో పాటు తగిన భద్రత మరియు వారి యోగక్షేమాలు సంబంధిత ప్రిన్సిపాల్ పర్యవేక్షి స్తూ ఉండాలని, జిల్లాలో ఉన్న ఆరు కేజీబీవీ లలో అనారోగ్య (సిక్ రూమ్స్) గదులలో విద్యార్థినిలకు సరైన పడకలు లేవని గమనించి, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలంలో కేజీబీవీ లలో అనారోగ్య గదులకు పడకలు మరియు ఇతర ముఖ్యమైన చిన్న అవసరాలను వెంటనే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, విద్యార్థినీలలో కంప్యూటర్ అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు రచన నైపుణ్యాలను బలోపేతం చేయడానికి తగిన సూచనలు, సలహాలు విద్యార్థినిలకు అందించారు. అనంతరం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని అన్ని గదులు మరియు రికార్డు రూమ్ తిరిగి పరిశీలించి కార్యాలయ నిర్వహణ బాగుందని చెప్పారు. కొత్తగా నియమించబడిన జిపిఓ లను వారి యొక్క విధులు, వివిధ రకాల పనుల కొరకు వచ్చే వారికి అందుబాటులో ఉండి సర్టిఫికెట్ గాని పట్టాల విషయంలో గాని ఆలస్యం చేయకుండా చూడాలని వారితో మాట్లాడారు. అదేవిధంగా కంప్యూటర్ రూమ్ రికార్డు రూమ్, సర్వే రూమ్ అన్ని రూములు పరిశీలించి రికార్డు తనిఖీ చేశారు. తాసిల్దార్ కార్యాలయం మంచిగా ఉందని ఇలాగే కార్యాలయాలు ఉండాలని సూచించారు. సిబ్బందిని అందరిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు, ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వరరావు, గజ్జల నరసింహారావు, యూడీసీ ఎస్.మల్లయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ శోభారాణి, చర్ల ప్రిన్సిపాల్ భానుప్రియ మరియు ఉపాధ్యాయులు,





## భద్రాద్రి రామయ్య వెండి శటారీ బహూకరణ

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం అమ్మపేట గ్రామానికి చెందిన ఎం.వెంకయ్య, భద్రమ్మ దంపతులు మంగళవారం వెండి శటారీని బహూకరించారు. దీని బరువు 37 గ్రాములు ఉండగా, విలువ రూ.73వేలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు వెంకయ్య దంపతులకు దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఐఎల్‌పీఏ మహాసభ బ్రోచర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన న్యాయమూర్తి శివనాయక్**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు నందు బార్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఐఎల్‌పీఏ 5వ రాష్ట్ర మహాసభ బ్రోచర్‌ను న్యాయమూర్తి వి.శివనాయక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తి ఏ.దుర్గాభవాని, ఏపీపీ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, కార్యదర్శి పూసల శ్రీనివాసచారి, విద్యాసాగర్, అంబేద్కర్, చైతన్య, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని అవులూరి సత్యనారాయణ కోరారు.




## దేవస్థానం ఎస్పీఎఫ్ సిబ్బందికి అగ్నిప్రమాద నివారణపై మాక్‌డ్రిల్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) సిబ్బందికి మంగళవారం అగ్నిప్రమాద నివారణపై భద్రాచలం సబ్ ఫైర్ ఆఫీసర్ జీ.శ్రీనివాస్ మాక్ డ్రిల్ చేసి అవగాహన కల్పించారు. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంబవిస్తే ఎలా అదపులు చేయాలో వివరించారు. గ్యాస్ బండ ద్వారా లీకేజీ కారణంగా మంటలు ఏర్పడితే మంటలు ఆర్పే ప్రక్రియను మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రరాజు, ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ గుంజా శ్రీను, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# టిఎన్ టియూసి నాయకుల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**సారపాక ,డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

తెలుగు దేశం పార్టీ, టిఎన్టియూసి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యులు, ఐటిసి పిఎస్పిడి ఐఎన్ టియూసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సారపాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో సారపాక సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ నాయక్ బరిలో నిలిచారని మిత్రపక్షాలు అందరు గెలుపుకు కృషి చేశారని మిత్రపక్షాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా టిఎన్టియూసి నాయకులపై ధ్వజమెత్తారు. ఈ టీఎన్టియూసి నాయకులు మా కాంగ్రెస్ అధిష్టానానికేమో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తున్నట్లు తెలియజేస్తూనే సదరు కొంత మంది తెలుగుదేశం పార్టీ, టిఎన్టియూసి కార్మిక నాయకులు సారపాకలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ తమ పార్టీ అభ్యర్ది అని చెప్పుకుంటూ ప్రజలను కాంగ్రెస్ కార్యకర్తలను, అయోమయానికి గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని టిఎన్టియూసి నాయకులకు తెలిపారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో కూడా ఐఎన్టియూసి అనుబంధ సంస్థ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగానే పని చేస్తుందని పేర్కొన్నారు. టిడిపి అభ్యర్థిని పెడతామని ప్రకటించి ఎందుకు పెట్టలేదని రాబోయే ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థిగా టిడిపి పెడుతుందా అని ప్రశ్నించారు. గత ఎన్నికలల్లో వైసీపీతో అనైతిక పొత్తు పెట్టుకొని ఇక్కడ అనైతిక రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని ప్రజలకు కార్మికులకు తప్పుడు సమాచారం అందించకుండా, మీ దృష్టి జరగబోవు 14వ వేతన ఒప్పందంలో పెట్టి మంచి వేతన ఒప్పందం చేయాలని, ఇప్పుడు ఉన్నటువంటి ప్రమాణాల ప్రకారం వేతనం రూపాయలు 21000 పెరగాలని లేనిపక్షంలో కార్మికుల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐటిఎన్టియూసి నాయకులు సో హెల్ పాషా, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లా వెంకటానారాయణ, గొల్లమరి చంద్రశేఖరెడ్డి, బ శ్రీనివాసరావు, జక్కుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న మణుగూరుకు కల్వకుంట్ల కవిత రాక

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16:**



ఈ నెల 18న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మణుగూరుకు రానున్నారు. ఆమె జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఏరియా లో పర్యటీంచనున్నట్లు, ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు జాగృతి, మణుగూరు ఏరియా హెచ్ఎం ఎస్ యూనియన్ నాయకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 18న మణుగూరుకు రానున్నట్లు 19న మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో పర్యటించి సింగరేణి కార్మికులను కలువనున్నారు.

# పంచాయితీ సమరంలో... ..ఒంటరి పోరు... ఎదురోడ్డి నిలిచి,గెలిచిన సిపిఐ(ఎం)

- ప్రత్యర్థి అధికార కాంగ్రెస్ పార్టీకి చెమటలు పట్టించింది
- చేదు అనుభవాన్ని మిగిల్చింది. చిరుమర్రి,ముదిగొండలో అన్ని పార్టీలు ఏకమై సిపిఐ(ఎం)ను ఓడించే లక్ష్యంగా పనిచేసిన పరాభవం తప్పులేదు. ఎర్రజెండాకు తిరుగులేదు.
- రెండు గ్రామాలలో సిపిఐ(ఎం) భారీ మెజార్టీతో ఘనవిజయం





గురూ గురుంచుకో

**ముదిగొండ ప్రభాతవార్త:** మండలంలో రెండో దశ ఈనెల 14న జరిగిన పంచాయతీ సమరంలో ఒంటరి పోరులో ఎదురొడ్డి నిలిచి,సిపిఐ(ఎం) గెలిచింది.విజయభేరి మోగించింది.ప్రత్యర్థి అధికార పార్టీ అభ్యర్థులకు చమటలు పట్టించి గుండెల్లో గుబులు పుట్టించింది.పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని ఢీకొట్టేందుకు మండలంలోని సిపిఐ(ఎం),బిఆర్ఎస్ పార్టీ పొత్తులుతో ఒప్పందం చేసుకొని పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనే రెండు జిల్లా పార్టీల ఆదేశాలతో నిర్ణయించుకున్నాయి. మండలంలో ఎన్నికల పొత్తులు,జిత్తులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ పొత్తు ధర్మాన్ని మరిచి,అధర్మంగా అధికార కాంగ్రెస్ పార్టీతో జతకట్టింది. ప్రధానంగా ముదిగొండ చిరుమర్రి,గ్రామంలో సిపిఐ(ఎం) ఓడించాలని లక్ష్యంతో కాంగ్రెస్,బిఆర్ఎస్,టిడిపి,బిజెపి పార్టీలు ఒక్కటై సిపిఐ(ఎం)ను పంచాయతీ ఎన్నికల్లో రెండు గ్రామాల్లో ఢీ కొట్టాలని,ప్రయత్నించి ఢీ కొట్టలేక,డీలచెంది,పరాభవం పొంది,కాంగ్రెస్ కూటమి ఓటమి పాలైంది,ముదిగొండ,చిరుమర్రిలో పంచాయతీ ఎన్నికల పోటీలో సిపిఐ(ఎం) ఒంటరి పోరాటం చేసి,ప్రజల మనసులను గెలిచి విజయం సాధించింది.చరిత్రను తిరగరాసింది.ముదిగొండ చిరుమర్రిలో ఎర్రజెండాను నింగికి ఎగరేశారు. నీలాకాశంలో,పున్నమి చంద్రుల పార్టీ శ్రేణుల కండ్లల్లో వెలుగుల నింపారు.కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో ముదిగొండ మేజర్ పంచాయతీలో సిపిఐ(ఎం) పంచాయతీ సర్పంచ్ గా పాగా వేయటం చర్చనీయాంశంగా మారింది.ముదిగొండ ప్రజలు మార్పును ఆస్వాదించి,అభివృద్ధికి పట్టం కట్టారు.అధర్మాలతో ఎప్పుడు గెలవరని,ధర్మం తప్పకుండా గెలుస్తుందని ప్రజల నిరూపించారు. ప్రజా సమస్యలను చేధించి,ప్రజాక్షేత్రంలో నిరంతరం నిలబడి కొట్లాడే పార్టీ సిపిఐ(ఎం) మాత్రమేనని, నమ్మి ఆపార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి ముదిగొండ, చిరుమర్రి గ్రామాల్లో సర్పంచులుగా గెలిపియటం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.పోరాట గడ్డలో ఉద్యమాల వేదికగా, నిరంతరం పార్టీ,ప్రజా సేవలో పనిచేయాలని పార్టీ నాయకత్వం ప్రధాన లక్ష్యం. సమస్యల వలయంలో ఉన్న ముదిగొండను, మంచికొండగా చేయాలని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని,శక్తియుక్తులతో పార్టీ ముందుకు వెళ్లేందుకు కృషి జరుగుతుంది.గ్రామాల అభివృద్ధి ప్రజాసంక్షేమతోపాటు,మౌలిక వసతులు కల్పించి రెండు గ్రామాల సర్పంచ్లు అందుబాటులో ఉండి సేవలందించాలని సర్పంచులుగా గెలిచిన కట్టకూరి ఉపేందర్,సామినేని రాంబాబు పంచాయితీ ఎన్నికల్లో ఒంటరి పోరులో గెలిచిన ముదిగొండ, చిరుమర్రి,ఎర్రజెండా ముద్దుబిడ్డలు.రెండు గ్రామాలలో ఘన విజయాన్ని సాధించారు. ముదిగొండ పంచాయతీ సర్పంచ్ గా కట్టకూరు ఉపేందర్,934 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు.చిరుమర్రి పంచాయతీ సర్పంచ్ గా సామినేని రాంబాబు,248 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో,పనిచేస్తూ ముందుకెళ్లేందుకు ఈఎన్నికలు ఒక ఊపు,ఉత్తేజాన్ని ఇచ్చాయి. నూతన శక్తిని కలగజేశాయి.మండలంలో పేదలకు అండగా,గ్రామాల సర్వతోముఖభివృద్ధికి వడివడిగా అడుగులు పడనున్నాయి.

# గుర్రాల వెంకటరమణ మృతికి సిపిఎం సంతాపం

**భద్రాచలంక్రైమ్,ప్రభాతవార్త :**



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సిపిఎం సానుభూతిపరులు గుర్రాల వెంకటరమణ మృతదేహానికి పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. రాజుపేట బీసీ కాలనీ శాఖ సీనియర్ సభ్యురాలు గుర్రాల సత్యవతి భర్త వెంకటరమణ. వెంకటరమణ పార్టీ పట్ల విధేయతతో పనిచేసేవారని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. వెంకటరమణ చిన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ పార్టీ ఆఫీస్ కార్యదర్శిగా గతంలో పనిచేశారని అన్నారు. వెంకటరమణ మృతి పట్ల సిపిఎం తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు 4వ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి ,, పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి 20వ వార్డు మెంబర్ ఇర్ప అనసూయ, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, కనక శ్రీ, స్థానిక సభ్యులు ఎం రేణుక ఝాన్సీ, కాకా రమణ, రుక్మిణి, హైమావతి, ఎస్ కోటి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా యూఎస్ వారికిట్ల బహుకరణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :**

శ్రీ చైతన్య స్కూల్లో మంగళవారం జరిగిన నేషనల్ ఏడునోటేక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నాసా వారి కిట్ల బహుకరణ ప్రోగ్రాంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భౌతికశాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లోకల్ ఇస్రో కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.జితేందర్ పాల్గొని విద్యార్థులకు నాసా వారికిట్లని బహుకరించారు. ఈసందర్భంగా డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సైన్స్ అండ్ పరిశోధన పట్ల ఆసక్తి ఉండాలని, అందరూ ఒకే విధమైన ఆలోచనతో కాకుండా ఇన్నోవేషన్‌తో కూడుకున్న ఐడియాలతో గోల్స్‌ని సెట్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులు నాగేశ్వర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేయూ వీసీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆకస్మిక సందర్శన

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :**

విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల తరగతుల నిర్వహణ, ప్రయోగశాలలు, గ్రంథాలయం, అధ్యాపకుల బోధనా విధానాలు, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# పురుషుల కుటుంబ నియంత్రణ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు

**వరంగల్ సిటీ డిసెంబర్ 16 ప్రభాతవార్త**



పురుషుల కుటుంబ నియంత్రణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ సి.కె.ఎం ఆసుపత్రి అనుబంధ ఉర్సు ఆసుపత్రిలో డా.కృష్ణారావు ఆధ్వర్యంలో పురుషులకు కుటుంబ నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి . సాంబశివరావు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు 15 మంది పేరు నమోదు చేసుకొన్నారని తెలిపారు. పురుషులకు చేసే వేసేక్టమీ ఆపరేషన్ సాధారణమైనదని ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్ అని అన్నారు. ఈ ఆపరేషన్ చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యాము రాదని వాళ్ల సాధారణమైన జీవితము గడపవచ్చుని అన్నారు. పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని గుర్తు చేశారు.పురుషులు ముందుకు వచ్చి వేసేక్టమీ ఆపరేషన్ చేయించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డా.ప్రతీక్, డిప్యూటీ డెమో, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .

## మూడో విడతకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు...

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...**



కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలు, సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు. మూడో విడతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు619, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు134, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 168, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు184, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు183 లను గుర్తించినట్లు తెలిపారు.

## సీతమ్మ మృతికి సంతాపం తెలిపిన కొత్వాల

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కొత్తగూడెం కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మండే వీరహనుమంతరావు తల్లి మండే సీతమ్మ ఇటీవల మరణించారు. మంగళవారం సుజాతనగర్ నాయకుల గూడెం లోని ఆమె స్వగృహంలో సీతమ్మ చిత్రపటానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండే తో పాటు ఆయన సోదరులు,కుటుంబ సభ్యులను కొత్వాల పరామర్శించి సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్,మండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**- ప్రారంభించిన ఇంచార్జ్ జీఎం ఎం.వి నరసింహారావు**

**- గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానముగా స్వీకరించాలి**




రుద్రంపూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం రుద్రంపూర్ లో మంగళవారం నుండి 3 రోజులపాటు కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం.వి నరసింహారావు, విశిష్ట అతిథిగా జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ విచ్చేశారు. ముందుగా ముఖ్య అతిథి, విశిష్ట అతిథి మరియు వేదికపై ఆశీర్నులైన ప్రముఖులతో జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ముఖ్య అతిథి ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎం.వి. నరసింహారావు గారు ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేసి, బెలూన్ లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 202526 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ పోటీలను సింగరేణి కొత్తగూడెం ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడా పోటీలలో గెలుపు ఓటములను సమానముగా తీసుకోవాలని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కంపెనీ పరిధిలోని మూడు రీజియన్ లలో ఉన్న ఆరు (6) జట్లు అయిన కొత్తగూడెం అండ్ కార్పొరేట్, ఇల్లందు మణుగూరు, భూపాలపల్లి ఆర్జీ 3, ఆర్జీ1 ఆర్జీ2, బెల్లంపల్లి మందమర్రి, శ్రీరాంపూర్ ల రీజియన్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలలో క్రీడాకారులు ఎటువంటి గాయాలు తగలకుండా జాగ్రతలు తీసుకుంటూ, స్నేహభావం తో ఈ 3 రోజుల క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇన్చార్జి జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్, డివై పిఎం జి. హరీష్, స్పోర్ట్స్ సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్ పిసి, ఈ ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, ఆరు (6) జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడే తుది ఎన్నికల పోరు...

**- మండలంలో మూడో విడుత ఎన్నికలకు సర్వం సిద్ధం**

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండలంలో మూడోవిడుత ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసారు. మొత్తం 31 గ్రామపంచాయతీలుండగా కారుకొండ, హర్యాతండా, అనిశెట్టిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన మొత్తం 28 సర్పంచ్ స్థానాలకు పోటీచేస్తున్న 75మ ఉంది సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. అదేవిధంగా మండలంలో మొత్తం 260 వార్డులకు గాను 39 వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగ మిగిలిన 221 వార్డులకు 532 మంది వార్డు సభ్యులు గ్రామ పోరులో తలపడుతున్నారు. 260 పోలింగ్ స్టేషన్లకు గాను ఏకగ్రీవమైన స్థానాలను మినహాయి ఉంచి మొత్తం 245 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 4 జోన్లు, 10 రూట్లను ఏర్పాటుచేసి బ్యాలెట్ బాక్సులు, ఇ తర సామాగ్రిని బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ జరగనుండగా, మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల పరికింపును అధికారులు చేయనున్నారు. మండల వ్యాప్తంగా 32.571 ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 15,845, స్త్రీలు 16,725 మంది ట్రాన్స్ జెండర్ ఒక్కరు ఉండగా ఏకగ్రీవ మైన స్థానాల ఓటర్లు మినహా మిగిలిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.






## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి...

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ఈనెల 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక...

**- జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేట్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర సీనియర్స్ పురుషుల,మహిళల పోటీలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సీనియర్స్ పురుషుల,మహిళల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్,న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. మంగళవారం జిల్లా బాక్సింగ్ కార్యాలయంలో కామేష్ మాట్లాడుతూ... తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సీనియర్ పురుషులు,మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని అందులో భాగంగా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బోడా జాన్, ఆర్యన్ వసుమూర్తి, యెర్రా ధనుంజయ్ లను,ఖమ్మం జిల్లా నుండి పోట్లపువ్వు హరిప్రియలను ఎంపిక చేయడం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారిని ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని నోయిడా లో జరుగు 9వ ఎలైట్ జాతీయ పురుషుల,మహిళల పోటీలకు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ వారు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.కే.అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

- సిబ్బంది విధి నిర్వహణపై ఆరానూతన కార్యాలయ భవన నిర్మాణం పై ప్లాన్ పరిశీలన

- అధికారులకు పట్టణ అభివృద్ధిపై సూచనలు

మధిర డిసెంబర్ 16 ప్రభాతవార్త :



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పర్యటనకు వచ్చిన ఆయన దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన కార్యాలయంలో అన్ని విభాగాలను



పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని ప్రజలకు అందుతున్న సేవలపై కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన వారు ఇచ్చిన సమాచారంతో సిబ్బంది ని ప్రశ్నలను అడిగారు. కార్యకలాపాల నిర్వహణకు సాఫ్ట్వేర్ సర్వర్లు పనిచేయడం లేదని దీని వలన పౌర సేవలకు జాప్యం జరుగుతున్నదని సిబ్బంది డిప్యూటీ సీఎంకు వివరించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని సమస్యను పరిష్కరించి ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కమిషనర్ అరిగల సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయ ప్రభుత్వ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది పనిచేస్తున్నారు, కాంట్రాక్టు సిబ్బంది కి వేతనాలు ఎక్కడినుంచి చెల్లింపులు జరుగుతున్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తులు వాటిని పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నూతన మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను డి ఈ నరేష్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ప్లాన్ లో కొన్ని సవరణలు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసే విధంగా పలు సూచనలను చేశారు.

# అర్చకుల సమస్యలను పరిష్కరించాలి

- డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేసిన అర్చకులు

మధిర డిసెంబర్ 16 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న ధూప, దీప నివేదన సంఘం అర్చకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు మధిర మండలం దెందుకూరు గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఆ సంఘం ఆధ్వర్యంలో పలువురు అర్చకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిడిఎన్ అర్చకుల సంఘం నాయకులు మాట్లాడుతూ ధూప, దీప నివేదన అర్చక పథకంలో అర్చకుల కొనసాగుతున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. అదేవిధంగా ఆరోగ్య భీమా కల్పించి, అర్చక కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అర్చకులకు అందించే గౌరవ వేతనాన్ని రూ.23,500 కు, పడితరం రూ. 4000 నుండి పదివేల రూపాయలకు పెంచాలని వారు కోరారు. అర్చకులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు



అందే విధంగా ఆర్థిక శాఖను ఆదేశించాలని వారు విన్నవించారు. అదేవిధంగా ప్రతి నెల వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అన్నవర్జుల ప్రసాద్ శర్మ, మునుగలేటి రమేష్ శర్మ, మరిగంటి భార్గవాచార్యులు, భైరవభట్ల రవికుమార్ శర్మ, జక్కేపల్లి మురళీకృష్ణ, అనుముల మురళీకృష్ణ, రాజేష్, రంగనాథ చక్రవర్తి, కురిమేటి రామకృష్ణ శాస్త్రీ, కాషావర్జిల నరసింహమూర్తి, చంద్రశేఖర్ అర్చకులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉపసర్పంచ్ బానోత్ కొండ

బోనకల్, ప్రభాతవార్త:

బోనకల్ మండల కేంద్రంలోని హరిజన కాలనీలో గల న్యామ్ చర్చ్ లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో బోనకల్ గ్రామ ఉప సర్పంచ్ బానోత్ కొండ పాల్గొన్నారు. ముందుగా చర్చ్ నిర్వహకులు ఐజెక్ పాల్ ప్రార్థన నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బానోత్ కొండ మాట్లాడుతూ.. క్రిస్మస్ సందర్భంగా.. సెమీ క్రిస్మస్ వేడుకలలో నన్ను ఆహ్వానించటం ఆనందంగా ఉందని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో... అంతటి శ్రీను, తేలూరి రమేష్, అంతోటి దిలీప్, తోటపల్లి జయరాజు, నాగరాజు, అంతోటి ఆదినారాయణ, అంతటి రమేష్, అన్నిపాక రమేష్, బొబ్బిళ్ళ పాటి రాజు, అచ్యుత్ పవన్, నరపోగు



విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాణాపురం సర్పంచ్‌నీ సన్మానించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- మాట నిలబెట్టుకున్న కళ్యాణ రాంబాబు

ముదిగొండ ప్రభాతవార్త:

బాణాపురం గ్రామ సర్పంచిని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులను అభినందిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి, పారదర్శక పాలనతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నం పూర్ణచందర్రావు, కళ్యాణం రాంబాబు, మాజీ అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్



వత్సవాయి లక్ష్మీనారాయణ, వార్డు నెంబర్లు మరికంటి జ్యోతి, ఆత్మకూరి ఉదయలక్ష్మి ్మ, మెట్టి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ప్రతినిధులు భూక్య ధర్మానాయక్, గుండు వెంకటేశ్వర్లు,




# గ్రామాలలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలి...

- అభివృద్ధికి కావలసిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేస్తా...

- పల్లెలన్నీ పచ్చగా కళకళలాడేలా తీర్చిదిద్దాలి..

- నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 16 :



గ్రామాలలో ప్రతి సర్పంచ్ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు...మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో వంకాయలపాటి వీరయ్య చౌదరి ఫంక్షన్ హాల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ అందరినీ శాలవులతో సత్కరించారు ఈ సందర్భంగ భట్టి మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా అందుకు కావలసిన నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేస్తామని ప్రతి పల్లె కూడా కళకళలాడుతూ ఉండాలని ఆయన సర్పంచులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి అని ప్రతి పల్లెలో కనపడాలని ఆయన తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో పల్లెలో రూపురేఖలు మార్చాలని సర్పంచుల వెన్నంటే ఉంటానని, గ్రామాల అభివృద్ధి ప్రణాళికల్లో వారితో కలిసి భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. సర్పంచులు పరిమిత వనరులను ప్రాధాన్యత క్రమంలో వినియోగించి, గ్రామీణాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి సర్పంచ్ రాగద్వేషాలకు అతీతంగా, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి తనదైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు భట్టి విక్రమార్క గుర్తుచేశారు.. వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థతోపాటు విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ సారించాలని సూచించారు. ప్రతి పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా సూచించారు. ప్రతి సర్పంచ్ గ్రామ ప్రజలతో ఏకీభావంగా, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని, అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ అసలైన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ , మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆవుల నాగేశ్వరరావు, కిలారి మనోహర్ బాబు, ఓరు వీరభద్రం, మడిపల్లి అంబిక, నారగాని రాంబాయి, గాదే నాగలక్ష్మి ్మ, తాళ్లూరు స్వప్న, కొప్పుల రజిని, జడ ప్రమీల ,కంచం ద్రౌపతి, ఆళ్ల మణమ్మ, కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ ,నాయకులు బందెల నాగర్జున, కొప్పుల గోవిందరావు, గాదె రామరావు తదితరులు పాల్గొన్నారు.



# తుది విడతకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

**ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
**కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



జిల్లాలో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఏడు మండలాల్లో మొత్తం 155 గ్రామపంచాయతీలు, 1,330 వార్డులు ఉన్నాయని తెలిపారు. 155 గ్రామపంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలలో నామినేషన్లు దాఖలు కాలేదని, 8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని, మిగిలిన 145 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే 1,330 వార్డులకు గాను మూడు వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదని, 256 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 1,071 వార్డులలో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు గాను అవసరమైన సిబ్బంది సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా అన్ని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని తెలిపారు. బుధవారం జరిగే పోలింగ్ సందర్భంగా అన్ని ఎన్నికల సిబ్బంది ఉదయం 7 గంటల కంటే ముందుగానే పోలింగ్‌కు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఓటరును నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని, బ్యాలెట్ పేపర్లపై ఉన్న గుర్తులను సిబ్బంది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో అనవసరమైన ఇతర సామాగ్రి ఏదీ ఉండకుండా కట్టుదిట్టమైన నియంత్రణ పాటించాలని ఆదేశించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ఫలితాలు పూర్తయిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ పూర్తైన అనంతరం బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు తదితర ఎన్నికల సామాగ్రిని పూర్తిగా స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం, అవకతవకలు లేదా పొరపాట్లు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ నివేదికలను సమయానుసారం ఎటువంటి అంతరాయం లేకుండా టి-పోల్ యాప్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు కట్టుబడి, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.... తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక మరియు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు చెప్పారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొబైల్ పెట్రోలింగ్, చెక్ పోస్టుల ఏర్పాటు ద్వారా కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తామని వెల్లడించారు. ఎన్నికల నియమ నిబంధనలను




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అభివృద్ధి వైపే ప్రజల తీర్పు...

**ఎవరెన్ని కుట్రలు చేసినా నా గెలుపును ఆపలేరు**
**రామాంజనేయ కాలనీ సర్పంచ్ సరిత ఠాగూర్**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ఓటర్లు ఎంతో విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధిని చూసి ఓట్లు వేశారని నిద్ర పార్టీ నాయకులు మాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేసిన ప్రజల విజ్ఞతతో ఆలోచించి ఓట్లు ద్వారా ఆశీర్వదించారని చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ సర్పంచ్ సరిత ఠాగూర్ అన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా తమకు ఎవరు ఉంటే అభివృద్ధి జరుగుతుందో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకున్నారని తనకు అత్యధిక మెజారిటీని ఇచ్చినందుకు అందరికీ రుణపడి ఉంటారని అన్నారు తన గెలుపు కోసం పాటుపడిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ప్రచారం లో పాల్గొన్న సిపిఐ శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తా...

**గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు...**
**నందా తండా సర్పంచ్ బలరాం...**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు పంచాయతీని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని అమ్ము చేయకుండా నా సాయశక్తుల కృషి చేస్తానని మండలంలోని నంద తండా పంచాయతీ సర్పంచ్ నాలుగు బలరాం అన్నారు. రెండు విడత పంచాయతీ ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిచిన ఆయన తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి తన గెలుపు కోసం కృషి చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు మీ అందరి నమ్మకాన్ని కాపాడుతానని పంచాయతీలో నెలకొన్న తాగునీటి రోడ్లు డ్రైనేజీ సమస్యలతో పాటు నూతన లైబ్రరీ నిర్మాణం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు తదితర వాటిని సాధిస్తానని పంచాయతీకి మరింత నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నెంబర్ వన్ గా నిలబెట్టడమే తన ఏకైక లక్ష్యమని చెప్పారు.



# సింగరేణి నూతన సీఎండీగా దేవరకొండ

**ఇంచార్జి బాధ్యతలు స్వీకరించిన డి.కృష్ణ భాస్కర్**
**మాతృ విభాగానికి తిరిగి వెళ్లిన ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ శ్రీ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులస్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.



# ఎంపీని కలిసిన నాయకులు...

చుంచుపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ని ఎన్.కె.నగర్ బాదావత్ తండా నూతన ఉప సర్పంచ్ మిడిదొడ్డి.లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్.కె.నగర్ గ్రామ అభివృద్ధి కి నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధి కి అన్ని విధాలుగా సహాయం అందిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, కార్తీక్ ,గొల్ల శ్రీను, నాగేంద్ర త్రివేది , ప్రకాష్, సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఓట్లతో ఆశీర్వదించారు అభివృద్ధి చేసి చూపిస్తా...

**మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**
**గౌతమ్ పూర్ సర్పంచ్ సపావత్ కళ్యాణి**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ప్రజలు నమ్మకంతో ఓటు వేశారు... ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని గౌతంపూర్ సర్పంచ్ సపావత్ కళ్యాణి అన్నారు. సిపిఐ పార్టీ తరపున బరిలో ఉన్న తనకు ప్రజలు ఓట్ల ద్వారా తమ ఆశీర్వాదాన్ని తెలిపారని పంచాయతీ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీకి రావాల్సిన నిధులను తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, పంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుంటానని చెప్పారు. తన గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, స్థానిక సిపిఐ నాయకులకు నా ప్రత్యేక ధన్యవాదాలు.



# నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా...

**రుద్రంపూర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ కోస్లీ**

కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



నన్ను గెలిపిస్తే పంచాయతీ సమగ్ర అభివృద్ధి చెందని ఓటర్లు విశ్వసించి నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మీ అందరికీ ఎల్లప్పుడూ పడి ఉంటానని రుద్రంపూర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ కోస్లీ అన్నారు. ప్రజల మద్దతు తనకు ఎల్లప్పుడూ ఉంటుందని తాను గతంలో సర్పంచ్ గా పనిచేసిన సమయంలో పంచాయతీని అన్ని రంగాల అభివృద్ధి చేశారని మరలా తనకు అవకాశం వచ్చినప్పుడు ప్రజలు తనకు అండగా నిలబడ్డారని వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారంతో పాటు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలోని నెంబర్ వన్ పంచాయతీగా తీర్చిదిద్దానని చెప్పారు. తన గెలుపు కోసం కృషిచేసిన ఎంపీ, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి అందుబాటులోకి తీసుకొని రావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**జనవరి నాటికి ధంసలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి**
**గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్ఓబీ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం డిసెంబర్16, ప్రభాత వార్త :

కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఖమ్మంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. నమూనా మ్యాప్ లను చూసి ఏజెన్సీలకు సూచనలు చేశారు. నిర్మాణ దశలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలని, పనులను వేగవంతం చేసి జనవరి కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరుపై బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. ఖమ్మం ప్రజలకు, ప్రక్క రాష్ట్రం వారికి ఈ జాతీయ రహదారి ఉపయోగపడుతుందని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, కాంక్రీట్ వాల్ జనవరి నాటికి పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో సేఫ్టీ నియమాలు పాటించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన సంవత్సరంలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్,



మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ సర్వీస్ రోడ్లు, మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నేషనల్ హైవే పిడి దివ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు పంజాల ఐలయ్య కు ఆహ్వానం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ఖమ్మం కు చెందిన కవి రచయిత విశ్రాంతి ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు ఆహ్వానం అందించారు. మాతృభాష ప్రయోజనాలను ప్రాముఖ్యతను వివరిస్తూ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళాభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 27 28 తేదీల్లో విజయవాడలో మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ లేఖనందించారు ఈ మహాసభల్లో ఆయన తెలుగు భాష పై కవిత గానం చేయనున్నారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలి

**అడిషనల్ డీసీపీ లా అర్డర్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కల్లూరు, తల్లాడ మండలాల ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది న వ ం య ం న వ్రా ర్తి తో వ్య వ వ ా రి ం చా ల ని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, ని బ ం ధ న ల న ు ఉల్లంఘించినా శాఖాపరమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## వైష్ణవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని కస్పా బజార్ శ్రీ వెంకటేశ్వర దేవాలయం శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయం సంబద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం బైపాస్ వెంకటేశ్వర స్వామి దేవాలయం తదితర ఆలయాల్లో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించారు. దేవత మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు గోదాదేవి అమ్మవారిని పల్లకిపై ఊరేగించి రంగనాథుని కి పూలమాలవేసి అమ్మవారికి తిరుమంజనం, మొదటి పాశుర విన్నపం కోవెల సేవ కాలం ఆరాధన తిరుప్పావై అర్చన తీర్థ ప్రసాద చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ విష్ణు సహస్రనామాలు పఠించారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధర్ ఆచార్యులు చక్రధారచార్యులు వెంకట కృష్ణమాచార్యులు ఆచార్య సాందీప్ శ్రీ రంగనాథ భక్తబృందం భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.





## సైన్స్ టాలెంట్‌లో న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 16, ప్రభాత వార్త:

2025 26 విద్యా సంవత్సరానికి గాను డా ఎ. యస్.రావ్ అవార్డ్స్ కౌన్సిల్ నిర్వహించిన టాలెంట్ సెర్చ్ పరీక్షలో న్యూ విజన్ విద్యార్థులు అద్వితీయ ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి నుండి 20 మంది విద్యార్థులు , 10వ తరగతి నుండి 16 మంది విద్యార్థులు, మొత్తం 36 మంది విద్యార్థులు ఫైనల్ లెవల్ కి అర్హత సాధించటం అభినందనీయమని పాఠశాల అకడమిక్ డైరక్టర్ సి. హెచ్. కార్తీక్ తెలిపారు. ఫైనల్ లెవల్ కి అర్హత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల చైర్మన్ సి.హెచ్. జి.క్. ప్రసాద్, ప్రిన్సిపాల్ జె.వి. మైఖేల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## ఆశ్రమ స్థలాన్ని పరిశీలించిన శ్రీ దత్త విజయనంద తీర్థ స్వామీజీ

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త;



శ్రీ గురుదత్త శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో ఖమ్మం ఇల్లెందు రోడ్డులో జయనగర్ కాలనీ ప్రాంతంలో నూతన ఆశ్రమ నిర్మాణానికి అవధూత దత్తపీఠ ఉత్తరాధిపతి శ్రీ దత్త విజయనంద తీర్థ స్వామీజీ మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. స్వామీజీ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఆశ్రమం ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు ఎస్ జిఎస్ హనుమాన్ దత్త మందిర ట్రస్ట్ వారు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది కార్యక్రమాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు

## సూర్యాపేట వాసిని అయినవారికి అందించిన అన్నం

ఖమ్మం అర్బన్, డిసెంబర్16(ప్రభాత వార్త)




అన్నం ఫౌండేషన్ వ్యవస్థపకుడు అన్నం శ్రీనివాస రావు సూర్యాపేట జిల్లా వాసికి అన్ని తానై సపరిచర్యలు చేసి మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలలోకి వెళితే మోతే మండల కేంద్రానికి చెందిన దేశ బోయిన శ్రీను సుమారు వయసు 35 సంవత్సరాలు గత తొమ్మిది సంవత్సరాలుగా మతిస్థిమితం కోల్పోయి ఇంట్లో నుండి ఎటో వెళ్లిపోయి వివిధ ప్రాంతాల్లో తిరిగి ఈ మధ్యకాలంలో ఖమ్మం వైరా రోడ్ లో తిరుగుచుండగా ప్రజలు అన్నం ఫౌండేషన్ కి ఇచ్చిన సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఇటీవల ఈ మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీసి ఆశ్రమానికి తరలించారు. అన్ని తానై అన్నం శ్రీనివాసరావు అతనిని మామూలు మనిషిగా తయారు చేశారు. అనంతరం విచారించగా పేరు, చిరునామా తెలుపగా మంగళవారం అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం నుండి మోతే పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి అక్కడి పోలీసుల ముందు ఆధారపరిచి పోలీసుల ద్వారా తండ్రి దేశమైన వెంకన్నని పోలీస్ స్టేషన్కు పిలిపించి విచారించి పోలీసుల సమక్షంలో కుమారుడిని తండ్రి దేశ బోయిన వెంకన్నకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు తండ్రి దేశబోయిన వెంకన్న తప్పిపోయిన మా కుమారుడిని చేరదీసి బాగు చేసి అప్పగించినందుకు అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియపరిచారు.

## కలిసి కట్టుగా ప్రజలకు సేవ చేయాలి

**- మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించిన సంస్థ వీసీ అండ్ ఎండీ వై.నాగిరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16:** అందరం కలిసి కట్టుగా ప్రజలకు సేవ చేయాలని, ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడపాలని రాష్ట్ర ఆర్టీసీ సంస్థ వీసీ అండ్ ఎం డీ వై.నాగిరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా డిపో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. అందరం ఆర్టీసీ అభివృద్ధి లో భాగస్వాములై ప్రజలకు సేవలు అందజేయాలని అన్నారు. తొలుత డిపోలో పని చేసే ఉద్యోగులతో



మాట్లాడి ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ఆవరణంలో మొక్కలు నాటారు. ఆయన ములుగు జిల్లా మేడారం వెళుతూ మణుగూరు డిపోను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ అండ్ ఎస్ వో రవీందర్, ఆర్ఎం సరి రాం, డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య, డీఎం శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారంకు సింగరేణి సహకారం

**- మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం బి. శ్రీనివాసచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16:**



మాజీ సింగరేణీయుల సిఎంపిఎఫ్ సమస్యల పరిష్కారానికి సింగరేణి తమ వంతు సహకారం అందిస్తుందని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఓ టూ జిఎం బి. శ్రీనివాసచారి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పైలెట్ కాలనీ ఎంవిటిసి నందు సింగరేణి యాజమాన్యం సహకారంతో సి.ఎం.పి.ఎఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పదవీ విరమణ చేసి ప్రతి నెల పెన్షన్ కోసం ఎదురుచూసే లబ్ధిదారులకు సౌకర్యవంతమైన సేవలు అందించడమే సింగరేణి భవిష్య నిధి కార్యాలయ సిబ్బంది లక్ష్యం కావాలని అన్నారు. పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులకు బాసటగా నిలిచేది పెన్షన్ అని వయసు ప్రభావం కావచ్చు, పెన్షన్ పై సరైన అవగాహన లేని కారణం కావచ్చు లేదా దూర ప్రాంతాలలో నివాసముంటున్న పెన్షన్ దారులకు సకాలంలో సమాచారం తెలియకపోవచ్చు అని ఈ పై కారుణాల వల్ల నిబంధనల ప్రకారం సమయానికి కొన్ని ధ్రువీకరణ పత్రాలు అందించలేని విశ్రాంతి ఉద్యోగులకు ఇబ్బంది కలుగకుండా మానవతా దృక్పథంతో కూడా వ్యవహరించాలని సిఎంపిఎఫ్ బాధ్యులకు సభాముఖంగా సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో లబ్ధిదారులు పెన్షన్ వివరాలు ఆన్లైన్లో పొందుపర్చాలని, పెన్షన్ దారులకు మెరుగైన సేవలు అందించే విషయంలో పి.ఎఫ్ కార్యాలయానికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం కొత్తగూడెం సిఎంపిఎఫ్ కార్యాలయ రీజినల్ కమిషనర్ వంశీధర్ మాట్లాడుతూ సింగరేణి అధికారుల సూచనల మేరకు సిఎంపిఎఫ్ లబ్ధిదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఆన్లైన్ ద్వారా పెన్షనర్ల సమస్యలు పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. పెన్షన్ దారులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా చరవాణి ద్వారా కూడా సంప్రదించవచ్చని పెన్షన్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. తొలుత సింగరేణి యాజమాన్యం, సిఎంపిఎఫ్ అధికారులు, యూనియన్ ప్రతినిధులతో బొగ్గు గనుల భవిష్య నిధి పై ప్రత్యేకంగా త్రైపాక్షిక సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో సీ కేర్స్ పోర్టల్ ద్వారా పదవి విరమణ చెందిన ఉద్యోగుల సిఎంపిఎఫ్ మరియు పెన్షన్ ప్రక్రియను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కమిషినర్ కనకమ్మ, మణుగూరు ఏరియా డిజిఎం(పర్సనల్), ఏరియా అధికార ప్రతినిధి ఎస్. రమేష్, ఎంవిటిసి మేనేజర్ శ్రీ నాగేశ్వరరావు , సిఎంపిఎఫ్ అధికారి చిరంజీవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస రావు, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంపిఎఫ్ సిబ్బంది వెంకటేశ్వర్లు, ఇతర సిఎంపిఎఫ్ ఉద్యోగులు సింగరేణి మాజీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కంది చేను కథ కల్పితమే

**- పట్టా మాదే... పరాయి పాలయ్యింది**

**- మేమెవరికి అమ్మలేదు...వారసులం బతికే ఉన్నాం**

**- సర్వే నంబర్లు 314/140, 314/141కి మేమే వారసులం**

**- మా భూమి తొగ్గుడెంలో ఉంది**

**- కొమరం గోపయ్య**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి ,ప్రభాతవార్త, డిసెంబర్,16:** మణుగూరు మండలం, సమితిసింగారం రెవెన్యూ గ్రామ పరిధిలో వివాదాస్పదంగా మారిన సర్వే నంబర్లు 314/140 ,314/141 కి సంభందించి వాస్తవ పట్టదారులు వెలుగులోకి వచ్చారు. వాస్తవ పట్టా దారుడు కొమరం మంగయ్య కుమారుడు ,ఆయన ఇరువురు కుమార్తెలు తెలిపిన వివరాలతో ఇప్పటి వరకు సదరు సర్వే నంబర్ల తో కబ్జా గురైన కంది చేను కథ మొత్తం పెద్ద కల్పన అని తేటతెల్లం అవుతుంది. 1976 నుంచి సదరు భూమికి అసైని గా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న కొమరం మంగయ్య మరణానంతరం ఆయన వారసులకు చెందాల్సిన పట్టా హక్కులు పరాయి పాలయ్యాయి. మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామంలో ఉండాల్సిన భూమిని కొమరం మంగయ్య కుటుంబం తో ఏ సంబంధం వ్యక్తులు జీవిల సదరు పట్టా హక్కులు కబ్జా చేశారు. 2016 వరకు మంగయ్య పేరిట 1బి రికార్డ్ ఉన్నప్పటికీ వారి కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా,ఎటువంటి విచారణ జరపకుండా రెవెన్యూ అధికారులు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన ధరణి పోర్టల్ లో కొత్త వ్యక్తిని పట్టాదారు విభాగంలో చేర్చి పాసు పుస్తకాలు ఇచ్చేశారు. లక్షల రూపాయలు చేతులు మారిన ఈ అక్రమ పట్టా కోసం పరిధులు దాటి వ్యవహరించిన రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ భూమి ఉండాల్సిన చోటును కూడా మార్చేసి మరింత పాపమ్ మూటకట్టుకున్నారు. ప్రభుత్వ అవసరాల కోసం సర్వే,ఫెన్సింగ్ లతో పంచనామా చేసి తమ కబ్జాలోకి స్వాధీనం చేసుకున్న భూమిని దొంగ పట్టాపొందిన వ్యక్తులు దరఖాస్తు చేయకుండానే అప్పగించారు. ఈ క్రమంలో తమ విధులను మరిచిన మణుగూరు రెవెన్యూ అధికారులు సదరు ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో పట్టా పొందిన వ్యక్తులు దుక్కిదున్ని కంది చల్లినా కేసులు పెట్టడానికి కూడా ముందుకు రాలేదు సరికదా సాక్షాత్తు ప్రభుత్వ ఖర్చులతో ఫెన్సింగ్ వేయబడ్డ భూమిలో రియల్ వ్యాపారం జరుగుతున్న చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ భూమికి తప్పుడు పట్ట ఇచ్చారు, భూమి అమ్ముకుంటున్నారు అని ఎవరు పిర్యాదు చేసినా హైకోర్ట్ ఆదేశాలు ఉన్నాయ్ ...మమ్మల్ని ఏం చేయమంటారు అన్న సమాధానం మినహా గత అధికారుల తప్పుల్ని సరి చేస్తే తమకు ఒరిగేదేమీ లేదు కదా అంటూ వెనకటి అధికారుల తప్పులకు వెన్నుకాస్తూ వస్తున్నారు. ఇటీవలే సదరు భూమిలోనే ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో సదరు కబ్జాలో ఉన్న భూమి తమదే అని ప్రకటించిన



రెవిన్యూ అధికారులు, తప్పుడు పట్టా జారీ విషయంలో గట్టిగా నోరు మెదపడం లేదు సరికదా చర్యల కు వెనుకాడటం పై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదంతా ఒకెత్తు అయితే తాజాగా కొమరం మంగయ్య కుమారుడు గోపయ్య,ఆయన కూతుర్లు, ఇమ్మడి చుక్కమ్మ, కురసం ఈశ్వరమ్మ లు తమ తండ్రి పేరిట రికార్డుల్లో ఉండాల్సిన సర్వే నంబర్లు తమకు మార్చిడి జరగక పోగా తమ కుటుంబం తో ఎటువంటి సంబంధం లేని వీరమ్మకు ఎలా మారిందో అధికారులు తేల్చాలంటున్నారు. మంగయ్య వారసుడు గోపయ్య మంగళవారం ప్రభాతవార్త తో తమ గోడు వెలిబుచ్చారు. మణుగూరు రెవిన్యూ కార్యాలయంలో ధరణి కుంభకోణాలు కుప్పలు తెప్పలుగా స్పష్టమైన ఆధారాలతో వెలుగు చూస్తున్నప్పటికి ఒక్క చర్య కూడా తీసుకున్న దాఖలాలు లేకపోవటం అధికారుల నిర్లక్ష్యమేకి అద్దం పడుతోంది. ఒక దొంగ పట్టాతో రెవిన్యూ శాఖను ముప్పుతిప్పలు పెడుతూ కోర్టును తప్పుదోవ పట్టించి ,వారి తప్పులు వారికే వేలెత్తి చూపి బ్లాక్ మెయిల్ చేస్తూ కబ్జా భూములతో కోట్ల రూపాయల రియల్ వ్యాపారం చేస్తున్న దళారులపై చర్యలకోసం వాస్తవాలు చెపుతూ కౌంటర్ వేయకుండా కాలయాపన చేస్తుంది ఏ స్వలాభం కోసమో అర్థం కావటం లేదు. వాస్తవ పట్టదారులు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఇకనైనా అధికారులు మేల్కొని మంగయ్య కుటుంబానికి న్యాయం చేసి వారికి పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.



**కొమరం గోపయ్య:** మా పట్టా హక్కులు కబ్జా కు గురయ్యాయి. మా నాన్నగారి పేరిట ఉన్న 314/140 , 324/141 లలో 4ఎకరాల 6 గుంటలకు పట్టా ఉంది.ఇప్పుడు ఆ నంబర్లతో కొమరం వీరమ్మ ఎలా పట్టా పొందిందో మాకు అర్థం కావటం లేదు. నాకు ఇద్దరు చెల్లెల్లు,5గురు కూతుర్లు ఉన్నారు వీరివరి కి కాకుండా,మా కుటుంబానికి ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా పట్టా మార్పిడి ఎలా జరిగిందో అధికారులు చెప్పాలి. మా భూమి తోగ్గుడెం లో ఉంది. ఇప్పుడు మా పట్టా నంబర్ల తో ముత్యాలమ్మ నగర్ లో కబ్జా ఎలా జరిగిందో మాకు తెలియదు. కలెక్టర్ ఈ దొంగ పట్టా పై స్పందించాలి మా నంబర్లు మాకు ఇప్పించాలి. తప్పుడు పత్రాలతో జారీ అయిన దొంగ పట్టా రద్దు చేయాలి.సంభదిత అధికారులు,కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి.

## రహదారి వెంట బొగ్గు పెళ్ళలు పడకుండా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకే ఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ2, కొండాపురం భూగర్భ గని కార్మికులు విధులకు వెళ్ళే ప్రధాన రహదారి వెంట దారికి ఆనుకొని రైల్వే ఫెన్సింగ్ పనుల మెటీరియల్ ను గుట్టలు గుట్టలుగా పోస్తున్నారని దానివల్ల విధులకు వాహనాల పై రాకపోకలు సాగించే కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఏరియా టీ బీ జీ కే ఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మంగళవారం ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ మిక్కిలినేని



రమేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. రాత్రి సమయాల్లో విధులకు రాకపోకలు సాగించే కార్మికులకు రహదారి వెంబడి కంకర, ఇసుక కుప్పలు ఇబ్బందిగా మారాయని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.. లక్ష్మీ క్రషర్ నుంచి బొగ్గు లోడింగ్ తో వెళ్ళే లారీల నుంచి బొగ్గు పెళ్ళలు అధికంగా రోడ్డు పై పడుతున్నాయని . మూల మలుపు ల వద్ద తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపారు విధులకు రాకపోకలు సాగించే కార్మికులకు ఇబ్బందిగా మారిందని రాత్రి సమయాల్లో విధులకు రాకపోకలు సాగించే కార్మికులకు ప్రధాన రహదారి ప్రాణసంకటంగా మారిందని ఆయన తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలి

**- ఆర్టీసీ వీసీ అండ్ ఎండీకి కార్మికులు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఆర్టీసీ డి పో కార్మికులు టీజీ ఆర్టీసీ వి సీ అండ్ ఎండీ వై. నాగిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మంగళవారం మణుగూరు ఆర్టీసీ డిపోకు విచ్చేయడంతో పలు రకాల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసి పరిష్కారం కోసం చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సబ్‌డివిజన్ గ్రామ పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

ఇల్లందు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

ఇల్లందు సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నారు. సెక్షన్ 144 అమలు ఎవరినీ ఉపేక్షి ంచేది లేదు. ఎన్నికల సందర్భంగా సెక్షన్ 144 బీఎన్ఎస్ఎస్ మరియు 136 యాక్ట్‌లు కఠినంగా అమలులో ఉన్నాయి. ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రబాను స్పష్టంగా హెచ్చరించారు. గొడవలు సృష్టించినా, ఓటర్లను ప్రలోభపెట్టినా ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు. డీఎస్పీ చంద్రబాను స్వయంగా సబ్‌డివిజన్ పరిధిలో పర్యటించి, పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఇల్లందు మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లను సందర్శించి, సిబ్బంది విధులు, ఓటర్ల సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్వేచ్ఛగా ఓటు వేయండి. ఓటర్లు తప్పనిసరిగా క్యూలైన్ పాటించాలని, అనవసర గుంపులు ఏర్పడకుండా పోలీసులకు సహకరించాలని డీఎస్పీ కోరారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు లేదా సమస్యలు తలెత్తితే వెంటనే సమీప



పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. నిరంతర అప్రమత్తత పోలింగ్ నుంచి కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు భద్రతా చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని డీఎస్పీ చంద్రబాను స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ ఇప్పటికే పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఎన్నికలతో గ్రామీణ ప్రజలు నిర్భయంగా తమ ప్రతినిధులను ఎన్నుకునే వాతావరణం కల్పించడమే పోలీసు శాఖ లక్ష్యమని






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నూతన ఓసిని త్వరితగతిన ప్రారంభించాలి

ఇల్లందు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి) ఓసిని త్వరితగతిన ప్రారంభించాలని ఇల్లందు ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఇల్లందుకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వరరావును ఐఎన్టియుసి నేతలు కలిశారు. జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి) ఓసి ఎప్పుడు ప్రారంభిస్తున్నారని అడుగగా 2026 ఫిబ్రవరి, మార్చి నెలల్లో పనులు ప్రారంభమవుతాయని డైరెక్టర్ తెలిపినట్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ఇల్లందు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

ఈనెల 19న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో అయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు. ప్రాణాంతక స్థితిలో ఉన్న రోగులను రక్షి ంచడంలో రక్తం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వైద్యుడు కాకుండానే ప్రాణాలు ఇవ్వవచ్చుని, ఒక్కో రక్తదానం నిండు ప్రాణాన్ని నిలబెడుతుందన్నారు. యువత మేల్కోండి... మీరే దేశ భవిష్యత్తు. ముందుకు రండి, రక్తదానం చేయండని కోరారు. ఇది మానవత్వానికి చిహ్నామని తెలిపారు. రక్తదానం చేయాలనుకునే వారు లేదా సందేహాలు నివృత్తి చేసుకోవాలనుకునే వారు బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఇంచార్జ్ రాజేష్‌ను 9550248208 నెంబర్ లో సంప్రదించవచ్చని సూచించారు.

# ఓటమి భయంతో పోలీసు రాజ్యం నడిపిస్తున్నారు

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ఓటమి భయంతో పోలీసులను కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చి సిపిఐ ఎంఎల్ పార్టీకి చెందిన నాయకులను కార్యకర్తలను కేసులు పేరిట భయభ్రాంతులకు గురిచేసి నిర్బంధాలను విధిస్తూ ఎన్నికల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మధు ఆరోపించారు. మంగళవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గుండాల కొమరారం ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టు లేక గెలిచే సత్తా ఉన్న ఎండి పై పోలీస్ సిబ్బందిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చి వారి సమక్షంలోని ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడంతో పాటు ఎన్డీ ,ఇతర పార్టీలకు చెందిన నాయకులను కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పోలీస్ నిర్బంధాల నడుమ ఎన్నికల నిర్వహించుకొని గెలుపొందాలని కుట్రతో కొమరారం ఎస్సై గుండాల పోలీస్ సిబ్బంది కండువా కప్పుకొని కాంగ్రెస్ నాయకులుగా వ్యవహరిస్తున్నారని దీనిపై ఎన్నికల అధికారులు దృష్టి సారించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగి విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, జె సీతారామయ్య ఎండి రాసిద్దిన్ కొండపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడే తుది పోరు

**- ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి పంచాయితీలలో 2 చొప్పున ఏకగ్రీవం**

ఇల్లందు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

ఇల్లందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో 2 పంచాయతీల చొప్పున ఏకగ్రీవం అయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులను సైతం ఏర్పాటు చేశారు. తుది విడత ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు మంగళవారం పట్టణంలోని జెకె కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానంలో కేంద్రాలను ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పత్రాలతో పాటు ఇతర సామాగ్రిని అందించగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఉదయం 7 గంటల



నుండి 1 గంట వరకు పోలింగ్ పూర్తయిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించి ఫలితాలను ప్రకటిస్తారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 650 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిఎస్పీ కోరారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు మంగళవారం ఇల్లందు ఏరియా లోని జి.యం కార్యాలయం లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు జెకె5, ఓ.సి లో జరుగుచున్న పనులను జీఎం వి.కృష్ణయ్యని అడిగి తెలుసుకున్నారు. తరువాత నూతన జే కే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్ రికార్డ్స్ ను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓ.సి కి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి అక్కడి నుండి బొగ్గు రవాణా జరిగేటట్లు చూడాలని ఏరియా జీఎం వి.కృష్ణయ్య కి తెలియచేసారు. ఈ కార్యక్రమం లో జి.యం (ఎస్టేట్) లక్షి ్మపతి గౌడ్, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, కే.ఓ.సి.పి.ఓ కే.గోవిందా రావు, జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (సివిల్) రవి కుమార్, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం**

**- 9 గ్రామపంచాయతీలకు పోలింగ్ ఏర్పాట్లు పూర్తి**

**- పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బంధోబస్తు**

**గుండాల, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మండలంలో బుధవారం జరుగనున్న 3వ విడుత ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు . మంగళవారం మండల కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు ఎన్నికల సామాగ్రితో ఆయా పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. గుండాల మండలంలో11 పంచాయతీలకు గానూ దామరతోగు, మామకన్ను పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. 9 గ్రామ పంచాయతీలలో 34 మంది సర్పంచ్ అభ్యర్థులు, 96 వార్డులలో 249 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సంబంధిత అధికారులు పూర్తి చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి



ఎన్నికల సిబ్బందికి తమ సామాగ్రిని అందించారు. సిబ్బంది వారికి కెటాయించిన కేంద్రాలకు బస్సుల ద్వారా చేరుకున్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. గుండాల మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన సోషల్ మీడియా టీమ్

దమ్మపేట, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
దమ్మపేట మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం సోషల్ మీడియా



టీమ్ ప్రధాన పాత్ర పోషించింది. వారు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజాపాలన కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం వారి విజయానికి బాటలు వేయడంలో కీలకంగా వ్యవహరించారు. దమ్మపేట సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి!!రాంబాబుల గెలుపుకు టౌన్ సోషల్ మీడియా ఇంచార్జి జెట్టి వెంకటేష్ నాయుడు ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షి స్తూ ఇంటింటి ప్రచారం,బైక్ ర్యాలీలను ఉత్సాహంగా చేయడం జరిగింది. ఈ క్రమంలో టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ అహ్మద్ రషీద్ వారిని అభినందించారు. అదే విధంగా సర్పంచ్‌గా విజయం సాధించిన పగడాల రమాదేవిని సోషల్ మీడియా టీమ్ కలుసుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రావి సీతారామయ్యకు ఘన నివాళి

దమ్మపేట, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
అమరజీవి కామ్రేడ్ రావి సీతారామయ్య 3వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సీతారామయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను మాజీ జిల్లా కమిటి సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ ఎగురవేశారు. సీతయ్య చిత్రపటానికి



మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే మహత్తరమైన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండా చేతబూని తన జీవితాంతం పేద ప్రజల కోసం, అణగారిన వర్గాల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం ప్రజల తరపున రావి మిలిటెంట్ పోరాటలు నిర్వహించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూకలకుంట సత్యనారాయణ, చిట్యారావు, భద్రయ్య, నారపోగు అనిల్‌కుమార్, జగన్నాథపు శ్రీనివాసరావు, చీకటి లక్ష్మీనారాయణ, కొలికిపోగు శ్రీనివాసరావు, కొలికపోగు లచ్చన్న, జగపతి, గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, చిలకబత్తుల ఆంజనేయులు, రావి సీతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలను సందర్శించిన చత్తీస్‌ఘడ్, ఒడిషా రైతులు

దమ్మపేట, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
పొరుగు రాష్ట్రాలైన చత్తీస్‌ఘడ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన రైతులు మంగళవారం దమ్మపేట మండలంలో పర్యటించి పామాయిల్ తోటలను పరిశీలించారు. మండలంలోని గండుగులపల్లిలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రాలను రైతు బృందాలు సందర్శించి పరిశీలించాయి. ఈ క్రమంలో పామాయిల్ సాగులో అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మంత్రి పామాయిల్ తోటలను చూసిన రైతులు అబ్బురపడ్డారు. సాగు పద్ధతులు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం గురించి మంత్రి అనుచరులు కాసాని నాగప్రసాద్ తదితరులు రైతులకు వివరించారు. అంతర్‌పంటల సాగు వల్ల వచ్చే అదనపు ఆదాయం, ప్రభుత్వం అందిస్తున్న రాయతీల గురించి తెలిపారు. సాంప్రదాయ పంటల కంటే పామాయిల్ సాగు ఎంతో మేలని, మార్కెటింగ్ ఇబ్బందులు లేకుండా స్థిరమైన ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు. క్షేత్రస్థాయిలో సాగు తీరును చూసినపొరుగు రాష్ట్రాల రైతులు తమ ప్రాంతంలో వీటిని అమలు చేస్తామని సంతోషం వ్యక్తం చేశారు.



## నూతన సర్పంచ్‌లను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్‌లను అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. మెచ్చాను ఆయన స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెంలో జమ్మిగూడెం సర్పంచ్ ముద్దిన వెంకట నర్సమ్మ, కేశప్పగూడెం సర్పంచ్ సోడెం భారతి, వేదాంతపురం సర్పంచ్ తోట వెంకటమ్మ, దురదపాడు సర్పంచ్ పండ రాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకోగా వారిని మెచ్చా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు వెంకన్నబాబు, యుఎస్ ప్రకాశరావు, దొడ్డ రమేష్, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జూపల్లి రమణారావు, సున్నం నాగమణి, కాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్‌రెడ్డి, సంక ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.



## సర్పంచ్ అనుషాను అభినందించిన తాటి

దమ్మపేట రూరల్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట మండలం అనంతారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన సునావత్ అనూష దేవి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లులను మందలపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచిగా ఎన్నికైన సునావత్ అనూష దేవిని తాటి వెంకటేశ్వర్లు శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బరగడ కృష్ణ, ఈదుల రాంబాబు, పద్దం శ్రీను, జర్పుల మధు, నూ నావత్ నందు, అజ్మీరా భరత్, బరగడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## వార్డు సభ్యుడిగా పానుగంటి విజయం

దమ్మపేట రూరల్ డిసెంబర్ 16 (ప్రభాత వార్త):
దమ్మపేట మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆరో వార్డులో పోటీ చేసిన పానుగంటి లక్ష్మణ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. తన తండ్రి పానుగంటి సత్యం వారసుడిగా రాజకీయాలలో అరంగేట్రం చేసిన లక్ష్మణ్ మొదటి సారి పోటీ చేసి విజయం సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న పానుగంటి సత్యం సర్పంచ్, ఎంపీటీసీ పదవులు చేపట్టారు. తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలలో ఎన్నో పదవులు చేపట్టి నిస్వార్థ ప్రజా సేవ చేశారు. ఆయన వారసుడిగా రాజకీయాలలోకి వచ్చిన విద్యావంతుడు అయిన పానుగంటి లక్ష్మణ్ ను ప్రజలు తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు.



## పదేళ్ల కష్ట ఫలితం ఈ విజయం జనసేన మండల అధ్యక్షుడు రెహమాన్

దమ్మపేట రూరల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
పదేళ్ల కష్ట ఫలితం జనసేన పార్టీ విజయమని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీతో కలిసి 12 వార్డులలో విజయం సాధించడం జరిగిందన్నారు. మండల అధ్యక్ష పదవి చేపట్టిన నాటినుండి పార్టీని బలోపేతం చేస్తూ గడిచిన జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఓటమి పాలయ్యామని ఓటమి తమ ప్రయాణాన్ని ఆపలేదన్నారు. ఏనాడు నిరాశ చెందలేదని మరింత పట్టుదలతో పార్టీ కోసం శ్రమించామన్నారు.నేడు స్థానిక పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసి ఘనవిజయం సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. వంద మందితో జనసేన ప్రయాణం ప్రారంభమై నేడు జనసేన గెలుపు ఓటములను శాసించే ఓటు బ్యాంకును సంపాదించుకున్నామన్నారు.10 ఏండ్ల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు, అవమానాలు భరించామన్నారు.జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పాన్ని దృష్టిలో పెట్టుకుని కష్టనష్టాలు కోర్చి పార్టీని ముందుకు నడిపించామన్నారు. ఈ విజయం మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. జనసేన అభ్యర్థిని నమ్మి ఓట్లు వేసిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ గెలుపు జన సైనికులలో ఉత్సాహం నింపిందని జనసేన పార్టీ నుంచి పోటీ చేసి 116 ఓట్లతో విజయం సాధించిన దాసరోజు సరితను అభినందించారు. పవన్ కళ్యాణ్ పిలుపుతో యువత రాజకీయాలలో రాణించి మార్పుకు నాంది పలకాలన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి రానున్న జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.



## పార్టీ వ్యతిరేకంగా పాల్పడిన వారిపై చర్యలు...?

చిట్యాల, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):
చిట్యాల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తులపై ఎమ్మెల్యే చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థి కటుకూరి పద్మ నరేందర్ గెలుపు కోసం సహకరించాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకంగా పనిచేసినట్లు వివరించినట్లు సమాచారం.

# నేడు మండలంలో మూడో విడత పోలింగ్..

. ఏన్కూరు,డిసెంబర్ 16, ప్రభాత వార్త :



మరి కొద్ది గంటలలో..మూడోవ విడత పల్లె పోరు ప్రారంభమవుతుంది..గ్రామ పంచాయతీ సర్పంచులను..వార్డులను ఎన్నుకునేందుకు ఓటర్లు బారులు తీ రనున్నారు. మండలంలో 25 గ్రామపంచాయతీ లు ఉండగా..వాటిలో నాలుగు గ్రామపంచాయతీలు హైకోర్టు స్టే కారణంగా ఎ లక్షన్ ఆగిపోయింది.మిగిలిన 21 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా..అందులో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైన్నాయి.నూక లంపాడు పంచాయతీలో ఎస్టీ జనాభా లేకపోవడంతో వార్డు మెంబర్లకు ఎన్నికల జరగనుంది. .18 గ్రామ పంచాయతీలలో 21447 ఓటర్లు ఉన్నారు.కొన్ని పంచాయతీలో 500 వరకు ఓటర్లు ఉన్నారు. ఆ పంచాయతీలలో సాయంత్రం నాలుగు గంటల వరకు ఫలితాలు వెలువ డుతాయి.మరికొన్ని గ్రామపంచాయతీలో 500 నుంచి 1000 లోపు జనా భా ఉన్న గ్రామపంచాయతీలు ఫలితాలు సాయంత్రం 6:00 గంటల లోపు.. రావచ్చుని భావిస్తున్నారు.1000 నుంచి2000 వేల జనాభా ఉన్న గ్రామపం చాయతీలో రాత్రి 9:00 గంటల వరకు ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

మూడో విడతకు సంబంధించి 20 మంది పీవోలు..151 మంది ఓపివోలు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సా ఫీగా సాగేందుకు 144 సెక్షన్ ను విధించారు. .ఓట్ల ఫలితాలు తేలే వరకు మద్యం దుకాణాల బంద్ కొనసాగుతూనే ఉంటుంది.

# డిస్ట్రిబ్యూష న్ సెంటర్ లో సౌకర్యాల ఏర్పాటులో అధికారుల వైఫల్యం

ఏన్కూరు,డిసెంబర్ 16, ప్రభాతవార్త



: మూడోవ విడత సర్పంచ్.. వార్డు సభ్యుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా..మండల కేంద్రమైన ఏనుకూరులోని గురుకుల బా లుర పాఠశాల మైదాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఎన్నికల సా మాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ దగ్గర అరకొర సౌకర్యాలు ఏర్పాటు చేయడం తో అధికారులపై పోలింగ్ హాజ రైన ఉద్యోగులు అసంతృప్తి చేశారు. కనీసం టెంట్లు కూడా సరిగా వెయ్యకుండా.. ఏదో మొక్కుబడిగా టెంట్లు వేసి చేతులు దులుపుకున్నారని..ఎన్నికల విధులకు హాజరైన ఉద్యోగులు సైతం నిరుత్సా హానికి గురయ్యారు.సౌకర్యాలు ఏర్పాటులో అధికారుల వైఫల్యమా? లేక నిధులు సమకూర్చటంలో..ఉన్నతాధికారుల అలసత్వం వహించారా?అనే ది విధులకు హాజరైన ఉద్యోగులకు అంతుపట్టని ప్రశ్న ప్రశ్నార్థకంగా మారిం ది. ఎక్కడ నుంచో వచ్చి మండలంలో జరిగే ఎన్నికల విధులకు హాజరైన ఉ ద్యోగులు చెట్ల కిందనే బ్యాలెట్ పత్రాలు లెక్క పెట్టుకోవాల్సి న పరిస్థితి వచ్చిం దని ఉద్యోగులు లోలోపల మదన పడ్డారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఉద్యోగులకు భో జనాలు చేసే సమయంలో ఎండలోనే నిలబడి తినాల్సి పరిస్థితి దాపురించిం ది.భోజనాలు మధ్యలోనే అయిపోవడంతో కొంతమంది ఉద్యోగులు నిరుత్సా హానికి గురయ్యారు.గతంలో ఎక్కడకు వెళ్లినాగాని..అధి కారులు బాగానే సౌ కర్యాలు కల్పించారని..కానీ ఇక్కడ మాత్రం విధులకు హాజరైన ఉద్యోగులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తి స్థాయిలో విఫలమైయా రని విధులకు హాజరైన ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.¯ చెట్ల కిందనే బ్యాలెట్ పత్రాలు లెక్కపెట్టుకొని సరి పెట్టుకోవాల్సి న పరిస్థితి ఉద్యోగులకు దాపురించింది.. స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ లో అధికారులు మండల స్థాయిలో కార్యరూపం దాల్చకపోవడంతో ఎన్నికలకు హాజరై ఉద్యో గులు నిరుత్సాహం గురయ్యారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అరకోర సౌకర్యా లు..చాలీచాలనీ భోజనాల పట్ల..జిల్లా కలెక్టర్ ఏమి చర్యలు తీసుకుంటారోనని వేచి చూడాల్సి న పరిస్థితి నెలకొంది.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ..స్వీకరణ కేంద్రాల తనిఖీ

.ఏన్కూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలురు పా ఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబంధిం చిన డిస్ట్రిబ్యూషన్..రిసెప్షన్ కేంద్రాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించారు. రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రా లు.. బ్యాలెట్ బాక్సులు.. పోలింగ్లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని ఆయ న పరిశీలించి పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిబంధనల మేర కు..విధులు నిర్వర్తించాలని..ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావు గా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. .పీవోలు.. ఏపీవోలు.. పోలింగ్ సామాగ్రిని..బ్యాలెట్ బాక్సులను..బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని..బ్యాలెట్ పేప ర్లు క్రమ పద్ధతిలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని ఆయన అన్నారు.ఏ వైనా సమస్యలు ఉంటే..జోనల్.. రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.మండలంలో 18 గ్రామ పంచాయతీలలో 151 పో లింగ్ బూతులకు..20 మంది రిటర్నింగ్ అధికారులు..151 ప్రొసీడింగ్ అధి కా రులు..ఇద్దరు జోనల్ అధికారులు.. పదిమంది రూట్ ఆఫీసర్లు..250 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు ఏన్కూరు ఎంపీడీవో భాగ్యశ్రీ తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రామకోటి, డిపిఓ ఆశాలత,తహసి ల్దార్ శేషగిరిరావు,ఎంపీ ఓ, జీవీఎస్ నారాయణ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను మంగళవారం సందర్శించారు.రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. సమస్యాత్మక కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నిక లసిబ్బంది తమ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ తొందరపాటు లేకుండా ఆర్ఓ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీసిఈవో దీక్షారైనా, మండల ప్రత్యేక అధికారులు రాజేశ్వరి, చందన్ కుమార్, సింగరేణి మండల తహసీల్దార్ రమేష్, యంపిడివో శ్రీనివాస్, ఎంపీ ఓ రాజేంద్రప్రసాద్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




## రాందాస్ నాయక్ కలిసిన గొల్లపూడి సర్పంచ్ మేడూరి

వైరా రూరల్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త )



వైరా మండలం గొల్లపూడి లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మేడూరి రామారావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ని మర్యాద పూర్వకంగా.ఈ రోజు క్యాంప్ ఆఫీస్ నందు కలిశారు, అఖండ మెజార్టీ సాధించిన సర్పంచ్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానంచేశారు. ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతు ఈది గొప్ప విజయం అని, గొల్లపూడి ప్రజలకు ఈ విజయం అంకితం చేస్తున్నని, త్వరలో జరగపోయే ఎంపీటీసీజడ్పీటీసీ ఎన్నికలో కూడా విజయ దుందుభి మోగించాలిఅనివారుకోరారు ,ఇన్నాళ్లు అభివృద్ధి కి గొల్లపూడి నోచుకోలేదు అన్ని రంగాల్లో గొల్లపూడి గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తానని రాందాస్ నాయక్ తెలిపారు త్వరలో గొల్లపూడి లో పర్యటన ఉంటుందని అభివృద్ధి పనులు శ్రీకారం చూడతనని,వారుచెప్పారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల నాయకులు షేక్ సైదా ముళ్లపాటి సీతారాములు , మేడూరి శ్రీనివాసరావు , మిట్టపల్లి సతీష్ వెంకటప్పయా పెండాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి కి సన్మానం

వైరా రూరల్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త )



వైరా మండలం నారపనేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శీలం చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో మిత్రులు బంధువులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా తల్లప్ప రెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి గ్రామాభివృద్ధి కోసం పాటుపడి వైరా మండలంలో నారపనేనిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి దంపతులను వారు సన్మానించారు ఈ కార్యక్రమంలో తల్లప్ప రెడ్డి శ్రీనివాస భాస్కర్ రెడ్డి ఐలూరి మోహన్ రెడ్డి ఐలూరి శ్రీనివాస్ రెడ్డి తల్లపరెడ్డి రవికిరణ్ రెడ్డి ఐవీఎస్ఎన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు

## పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను కలిసిన ఖానా పురం సర్పంచ్ బాలాజీ

వైరా రూరల్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త )

వైరా మండలంలనూతనంగా ఎన్నికైన ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను వారి నివాసంలో కలిశారు ఇటీవల జరిగిన గ్రామంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా గెలిచి సర్పంచ్ గా నియమితులైన వైరా మండలం ఖానాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా బాలాజీ కామేపల్లి మండలం టేకులతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ జర్పుల రెడ్డి , తాళ్ళగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ లకావత్ సునీత పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నుమర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారిని శాలువాతో సత్కరించిన అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొత్తగా పాలకవర్గం ఏర్పడ్డ తర్వాత సర్పంచులు గా మీరు బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా నూతన సర్పంచులకు వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం , జిల్లా మైనారిటీ కార్యదర్శి షేక్ రఫీ , మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి...

**- పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిలతో తరలిన సిబ్బంది**

**- నేడు డివిజన్లో పంచాయతీ పోలింగ్...**

**- సమస్యాత్మక గ్రామాల్లో గట్టి భద్రత...**



**సత్తుపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

మూడో దశ స్థానిక సంస్థల ఎన్నికలు సత్తుపల్లి నియోజకవర్గంలో బుధవారం జరుగుతుండటంతో అధికారులు పోలింగ్ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలో 130 గ్రామపంచాయతీలు ఉండగా 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అవటంతో, మిగిలిన118 గ్రామపంచాయతీ సర్పంచి వార్డ్ నెంబర్లకు పోలింగ్ జరగనుంది. సత్తుపల్లిలో మూడు పంచాయతీలు, ఏం సూర్ లో మూడు పంచాయతీలు, కల్లూరు రెండు పంచాయతీలు, తల్లాడ మూడు గ్రామపంచాయతీలు, పెనుబల్లి ఒక పంచాయతీ చొప్పున మొత్తం 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన పంచాయతీలకు పోలింగ్ ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి మండలంలో 180 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 550 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు ,150 మంది పోలింగ్ అధికారులు, 23 మంది ఆర్వోలు, ను నియమించారు. మండలాన్ని ఏడు క్లస్టర్లుగా విభజించి ఏడుగురు రూటు అధికారులనునియమించారు.

**- డివిజన్లో 163 బి ఎన్ ఎస్ యాక్ట్ అమలు...**

గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా 163 బిఎన్ఎస్ యాక్ట్ అమల్లో ఉందని ఏసీపీ వసుంధర యాదవ తెలిపారు. సమస్యఆత్మక గ్రామాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పోలీస్ సిబ్బందికి సహకరించాలని, ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలని ఏసీబీ వసుంధర యాదవ్ కోరుతున్నారు.

# మచ్చలను నిరక్ష్యం చేస్తే భవిష్యత్తులో అంగవైకల్యం తప్పదు...

**- కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం**

**- 2025 వైద్యాధికారులు, నోడల్ అధికారులకు శిక్షణ...**



**కొత్తగూడెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, నోడల్ అధికారులతో కలిసి "కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం – 2025" పై సమీక్ష సమావేశం, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎమ్అండ్ హెచ్ఓ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ... శరీరంపై రాగి వర్ణంలో లేదా చర్మ రంగుకంటే తక్కువ రంగులో మచ్చలు కనిపించి, ఆ మచ్చలపై స్పర్శ (సెన్సేషన్) లేకపోతే కుష్టు వ్యాధిగా అనుమానించాల్సిందిగా సూచించారు. అటువంటి వ్యక్తులను వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి వైద్యాధికారులచే పరీక్షలు నిర్వహించి గుర్తించాలని తెలిపారు. ఈ మచ్చలను నిరక్ష ్యం చేస్తే భవిష్యత్తులో అంగవైకల్యం ఏర్పడి కుటుంబానికి భారంగా మారే ప్రమాదం ఉందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ 14 రోజుల కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గుర్తింపు ఉద్యమం ఈ నెల 18వ తేదీ నుండి 31వ తేదీ వరకు 14 రోజుల పాటు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఆశ కార్యకర్తలు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి వ్యక్తిని పరిశీలించడం జరుగుతుందని, ఈ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని ఆశ కార్యకర్తలను కోరారు. ప్రస్తుతం జిల్లాలో 45 కుష్టు వ్యాధి కేసులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతోందని తెలిపారు. జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు మొత్తం 582 కుష్టు వ్యాధి కేసులను గుర్తించి చికిత్స అందించగా, అందులో 532 మంది పూర్తిగా చికిత్స పొంది ఆరోగ్యవంతులుగా మారారని వివరించారు. ఈ గుర్తింపు ఉద్యమంలో మొత్తం 2,29,336 ఇండ్లను, 1,407 మంది ఆశ కార్యకర్తలు పాల్గొని సందర్శించనున్నారు. గత మార్చి నెలలో నిర్వహించిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో 2,29,336 గృహాలను సందర్శించి 1,702 అనుమానిత కేసులను గుర్తించగా, అందులో 25 మందికి కుష్టు వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించడం జరిగింది.

**- గత సంవత్సరాల వారీగా గుర్తించిన కేసుల వివరాలు:**

2019లో – 62 కేసులు2022-23లో – 38 కేసులు2023-24లో – 36 కేసులు2024లో – 25 కేసులు ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్వో జయలక్ష్మి ్మ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధిగా సమయపాలన పాటించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బంది అందరూ అటెండెన్స్ రిజిస్టర్, మూవెంట్ రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీల ప్రసవ క్యాలెండర్లను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రమాదకర గర్భిణీ స్త్రీలను ముందస్తుగా గుర్తించి అవసరమైతే ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారం రాథోడ్, ఏవో ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, బద్రు పీటీ , మోహన్ డీపీఎం, డీపీఓ సరిత, జిల్లా వైద్యాధికారులు, నోడల్ పర్సన్స్ తదితరులు

# నేడే పోలింగ్ ..

- *తేలనున్న సర్పంచ్, వార్డు సభ్యుల భవితవ్యం..*
- *కేంద్రాలకు తరలిన పోలింగ్ సిబ్బంది, సామాగ్రి..*
- *7 గంటల నుంచి 1 గంట వరకు పోలింగ్, 2 గంటలకు లెక్కింపు..*
- *విజయోత్సవ ర్యాలీలు నిషేధం*



**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 16:**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జూలూరుపాడు మండలంలో నేడు బుధవారం పోలింగ్ జరగనుంది. మొత్తం 24 పంచాయతీల్లో 2 ఏకగ్రీవం కాగా ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన 21 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహించనున్నారు. ఈ పంచాయతీల పరిధిలో మొత్తం 24,461 మంది ఓటర్లు ఉండగా వీరిలో 12000 మంది పురుషులు,12461 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల భవితవ్యం నేడు తేలనుంది. పకడ్బందీ ఎన్నికల నిర్వహణ కోసం మండలంలో 12 రూట్ లను గుర్తించి 12 మంది రూట్ ఆఫీసర్లు, నలుగురు జోనల్ ఆఫీసర్లను ప్రత్యేకంగా నియమించారు. ప్రత్యేక అధికారులు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నారు. 174 పోలింగ్ కేంద్రాల్లో 208 మంది పోలింగ్ ఆఫీసర్లు, 252 మంది అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లతో పాటు సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహించనున్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక పోలీసులు ఎన్నికల విధులకు హాజరయ్యారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం నుంచి పోలింగ్ సిబ్బంది దూర ప్రాంతాల నుంచి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకున్నారు. సాయంత్రం సమయానికి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందితో పాటు, సామాగ్రి, పోలీస్ బలగాలు కూడా చేరుకున్నాయి. ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎండిఒ అజయ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ్మ, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, ఎంపీఒ తులసీరామ్ పలువురు మండల అధికారులు ఎన్నికల పర్యవేక్షణ చేపట్టారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహణ, ఆ తర్వాత 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. సర్పంచ్ ఎన్నికతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేస్తారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ నిబంధన అమలులో ఉంటుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ శాఖ హెచ్చరించింది. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, గుంపులుగా గుమికూడడం పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామాగ్రి అనుమతించబడవని అధికారులు పేర్కొన్నారు. ఫలితాలు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం కూడా పూర్తిగా నిషేధం అని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి విజ్ఞప్తి చేశారు.




# గెలుపు గుర్రాల దిశగా కాంగ్రెస్ అభ్యర్థులు..

**- ప్రభుత్వ పథకాలే గెలుపుకు సోపానం..**

**సత్తుపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :**








సత్తుపల్లి మండలంలో సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ ఉపసంహరణ దగ్గర్నుంచి గత వారం రోజుల గా వారికి కేటాయించిన ఎన్నికల గుర్తులను గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఓటర్లకు వివరించిన అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులకు నేడు ఓటర్ అన్న తీర్పు ఇవ్వనున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల బలపరిచిన అభ్యర్థుల గెలుపు, వారి విజయాన్ని కాంక్షి స్తూ మండలంలోఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే దంపతులు తిరిగి ప్రచారం చేయడంతో దాదాపు వారి గెలుపు ఖరారు అయినట్టుగా తెలుస్తుంది. మండలంలో ప్రధానంగా గంగారం గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి ప్రదాత, మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గ్రామంలో కోట్లాది రూపాయల విలువైనతన సొంత డబ్బులతో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ల దంపతుల సహకారంతో బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి ( కత్తెర గుర్తు) గెలుపు వైపు దూసుకెళ్తున్నారు. అలాగే రేజర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి భీమిరెడ్డి అరుణ (ఉంగరం గుర్తు) అరుణ తనయుడు ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ల సన్నిహితు డు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమా లే అరుణ గెలుపు కు సోపానంగా నిలిచాయి. కిష్టారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు (కత్తెర గుర్తు) గెలుపుదిశగాదూసుకెళ్తున్నారు. రాజేశ్వరి భర్త ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట రేనందు విజయకుమార్ల ముఖ్య అనుసరుడు కావటంతో ఆయన కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఫలితమే రాజేశ్వరి గెలుపుకు దీటుగా నిలిచాయి. మండలంలో అధికారకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపుదిశగాదూసుకెళ్తున్నా.రు. కిష్టాపురం సర్పంచ్ అభ్యర్థి,పొన్నగంటి జోగారావు (బ్యాట్ గుర్తు) తుంబూరు సర్పంచ్ అభ్యర్థి చీకటి చిట్టి రావు ( ఉంగరం గుర్తు) బేతుపల్లి కొప్పుల శ్రీనివాసరావు (ఉంగరం గుర్తు) పాకల గూడెం సర్పంచ్ అభ్యర్థి ధారావతు సునీత (కత్తెర గుర్తు) గౌరి గూడెం సర్పంచ్ అభ్యర్థి తోటకూర అనూష (ఉంగరం గుర్తు) యాతాలకుంట సర్పంచ్ అభ్యర్థి,తాటి ఈశ్వరి (ఉంగరం గుర్తు) కొత్తూరు అయినంపూడి శ్రీనివాసరావు (ఉంగరం గుర్తు) సదాశివుని పాలెం సర్పంచ్ అభ్యర్థిచాట్ల దుర్గ (ఉంగరం గుర్తు) రేగళ్లపాడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాస్ లైన్ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి మెచ్చు దేవరాజ్ ( ఉంగరం గుర్తు) ల పై పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపు గుర్రాలుగా నిలిచారు.

**నువ్వా నేనా అంటున్న పంచాయతీలు...**

మండలంలో చెరుకుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, పోట్ల బాబూరావు,బుగ్గపాడు సర్పంచ్ అభ్యర్థులు మోదు గుమాడి తులసీదేవి ,బొడ్డు రోజా లక్షి ్మ, కాకర్లపల్లి సర్పంచ్ అభ్యర్థులు చల్లారి వెంకటేశ్వరావు, పొదిలి మారేశ్వర రావు, సిద్ధారం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా తోట కూర లక్ష ్మణరావు, తోటకూర మధు,తాళ్లమాడ సర్పంచ్ అభ్యర్థులు కోట కృష్ణ, సిరికొండ వంశీ, ల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ తీవ్రంగా

# ఉపసర్పంచ్ పవర్ ఫుల్... మరి కాస్ట్లీ కూడా..!

**నిధుల వినియోగంలో ఉమ్మడి చెక్ పవర్బాధ్యతలు మాత్రం**

**పూర్తిగా సర్పంచ్ కే చెక్ పవర్ ఇద్దరికీ..**

**బాధ్యత ఒక్కరిదేపల్లె పోరు లో ఈ పదవికి తీవ్రపోటీ..**

**ఇక పదవి కోసం కొనుగోళ్ళు సరే సరే..**

*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

గ్రామ పాలనలో ఉపసర్పంచ్కీలక భూమిక పోషించనున్నారు. నామమాత్రపు పాత్రకే పరిమితమైన ఉపసర్పంచ్ 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పవర్ ఫుల్ గా మారారు. పంచాయతీ పరిధిలో నిధుల వినియోగం పై సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కూడా ఉమ్మడి చెక్ పవర్ ను కట్టబెట్టారు. ఈ నిర్ణయం ఉపసర్పంచ్ పోస్టును బలంగా తయారు చేసింది. దీంతో తాజాగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ఈ పదవి దక్కించుకునేందుకు హోరాహోరీగా పోరు సాగుతుంది. సర్పంచ్, ఉపసర్పంచ్ జాయింట్ చెక్ పవర్ ఉంటుంది. విధుల నిర్వహణ సర్పంచ్ కు ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలులో విఫలమైతే సర్పంచ్ పై చర్యలు తీసుకునే అవకాశం ఈ చట్టానికి ఉంది. ఉపసర్పంచ్ సహా పాలకవర్గాన్ని కూడా ఇందులో భాగస్వాములను చేయకపోవడం గమనారం. అంతే, కాకుండా అక్రమ నిర్మాణాలు జరిగినా, నిర్ణీత వ్యవధిలో అనుమతులు మంజూరు చేయకున్నా సర్పంచ్ పై వేటు పడుతుంది. ఉప సర్పంచ్ మాత్రం మినహాయింపు నిచ్చింది. గ్రామ పంచాయతీ నిధుల వినియోగంలో ఉమ్మడి చెక్ పవర్ కల్పించిన సర్కార్ బాధ్యతలను మాత్రం పూర్తి స్థాయిలో సర్పంచ్ లకే అప్పగించింది. దీంతో ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ పోస్టుకు నువ్వా..నేనా అన్నట్లు పోటీ జరుగుతుంది. దీంతో సర్పంచ్ పదవి రిజర్వుడు అయినా గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచ్ పదవి కి డిమాండ్ బాగా పెరిగింది. ఈ పదవిని దక్కించుకునేందుకు అవసరమైన కొనుగోళ్లు.. బేరసారాలకు కూడా కొన్ని రాజకీయ పార్టీలు నైతిక విలువలు విస్మరించి బహిరంగంగా కొనుగోళ్లకు తెర ఎత్తటం గ్రామాల్లో తీవ్ర చర్చినీయాంశంగా మారింది. గ్రామాల అభివృద్ధి మాట ఎట్లున్నా, ఆర్థిక స్తోమత దండిగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ ఎన్నికల్లో ప్రత్యక్షంగా కనబడుతోంది. గ్రామ సర్పంచ్ ను నేరుగా ఓటర్లే ఎన్నుకుంటుండగా, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తమలో ఒకరిని ఈ పోస్టుకు ఎన్నుకుంటారు. గతంలో ఈ పదవికి అంతగా డిమాండ్ ఉండేది కాదు. వార్డు మెంబర్ కు ఉన్న అధికారాలే ఉప సర్పంచ్ కు ఉండడం వల్ల ఈ పదవి కేవలం అలంకారప్రాయం గానే మిగిలిపోయేది. నూతన పంచాయతీరాజ్ చట్టం అమలుతో ఈ పోస్టుకు యమా గిరాకీ పెరిగింది. ముఖ్యంగా రిజర్వ్ స్థానాల్లో ఈ పదవికి పోటీ తీవ్రంగా నెలకొంది. ఉపసర్పంచ్ స్థానానికి రిజర్వేషన్ వర్తింపజేయకపోవడంతో సర్పంచ్ గిరిని ఆశించి భంగపడ్డ అభ్యర్థులు ఈ పోస్టు పై కన్నేశారు. ఈ పదవితో కూడా గ్రామ రాజకీయాలను శాసించవచ్చని భావిస్తున్న అభ్యర్థులు జనరల్ వార్డుల నుంచి బరిలో దిగారు. తద్వారా వార్డు మెంబర్ గా విజయం సాధించి ఉపసర్పంచ్ పదవిని చేజిక్కించుకోవాలని ఎత్తుగడలు వేశారు. ఈ నేపథ్యంలో ఈ పోస్టుకు అవసరమైన సంఖ్యా బలాన్ని కూడా సమీకరించుకునేందుకు మొదటి నుంచే వార్డులలో పోటికి దిగిన అభ్యర్థులతో మంతనాలు జోరుగా సాగించారు. ఈ మేరకు వార్డు నెంబర్ గా గెలవగానే తమ క్యాంపుల్లో చేరేలా కొంతమేర సంప్రదింపులు బాగానే జరిపారు. సర్పంచ్ ఓట్ల లెక్కింపు అనంతరం వెంటనే ఉపస ర్పంచ్ పదవిని కూడా ఎన్నుకోవాల్సి ఉన్నందున ఇప్పటికే గెలుస్తారనే నమ్మకం ఉన్న అభ్యర్థులు ఆర్థిక చేయూత కూడా అందించారు. గ్రామాలలో ఒక రాజకీయ పార్టీకి చెందిన సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థికి మద్దతుగా ఇచ్చి కూటమిగా ఉన్న మరొక పార్టీ తమ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమి పాలవడంతో వెంటనే ప్లేటు మార్చి సర్పంచ్ గా ఎన్నికైన అభ్యర్థి కి చెందిన ప్రతిపక్ష రాజకీయ పార్టీ తో మంతనాలు సాగించి ఆర్థిక వనరులు వెదజల్లి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవడం రాజకీయ వర్గాలలో చర్చగా మారింది. రాజకీయ పార్టీలలో నైతిక విలువలు కొరవడ్డాయని పలువురు రాజకీయ నాయకులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓట్ల కోసం సాగించే మద్యం, మాంసాహారం, నగదు బట్వాడాలతో మొదలైన తంతు ఏకంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవుల కొనుగోళ్లకు దారి తీయడం పట్ల ప్రజాస్వామిక వాదులు ముక్కున వేలు వేసుకొని... ఔరా... ఇదేనా... ప్రజాస్వామ్యం అంటూ నిక్చేస్టులవుతున్నారు.




## పంచాయతీలలో ఆదర్శమైన పాలన అందించాలి

**మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు ఆదర్శవంతమైన పాలనను అందించాలని రాష్ట్ర రెవేన్యూ, గృహానిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. నేలకొండపల్లి మండలం లోని వివిధ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాల సభ్యులు మంగళవారం రాష్ట్ర రెవేన్యూ, గృహానిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డినీమర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ లు, వార్డు సభ్యులను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని చెప్పారు. పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు కార్యచరణను రూపొందించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, కోనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, కాంగ్రెస్ నాయకులు తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్, చెరుకుపల్లి ఉపేందర్, కొత్తపల్లి ఆనందరావు, మందడి నాగశ్రీను, చెరుకుపల్లి. రాజేష్, తోట చలపతి, పాకనాటి సంగీత, మేకల ఆర్జున్, పిచ్చయ్య, తోట సురేష్, నాగేశ్వరరావు, కనకభాస్కర్. పరిమి మాధవి, శంకర్ రెడ్డి, తిగుళ్ల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులను కలవనున్న మంత్రి**

*కూసుమంచి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం (నేడు) పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన



ప్రజా ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కూడా మంత్రి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.




## తల్లిదండ్రుల సమావేశం విజయవంతం

*అశ్వారావుపేట టౌన్ , డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

మండలంలోని మామిళ్ళవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వినాయకపురం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



విజయవంతమైంది. మంగళవారం వినాయకపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మొత్తం 34 మంది తల్లిదండ్రులకు గాను 24 మంది హాజరయ్యారు. దీంతో 80శాతం నమోదు కాబడి విజయవంతమైనట్లు మండల విద్యాశాఖ అధికార ప్రసాదరావు తెలిపారు. తల్లిదండ్రులకు కొద్ది రోజుల ముందుగానే సమాచారం ఇవ్వడంతో పాటు పాఠశాల సమయం ముగిసిన తర్వాత 5గంలకు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన తేదీన కాకుండా ఉపాధ్యాయులకు స్వీయ నిర్ణయాధికారం ఇస్తే ఈ విధంగా విజయవంతం గా సమావేశాలు నిర్వహించవచ్చని, ఆ పాఠశాల ఉపాధ్యాయుల విన్నూత్న ఆలోచన ఈ చర్య సత్ఫలితం ఇచ్చిందని అన్నారు.

## నిస్వార్థ సైనికుడు కొనకళ్ళ

*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

వృత్తిరీత్యా దేశ సరిహద్దుల్లో ఇంజనీర్ అద్భుతాలు సృష్టిస్తూనే తన మాతృభూమిపై ఉన్న మక్కువతో మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తన మార్క్ను చూపించారు. మేఘా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ మేనేజర్గా పనిచేస్తున్న కొనకళ్ల సత్యనారాయణ స్వగ్రామం తిరుమల కుంటలో కాంగ్రెస్ పార్టీకోసం 10రోజుల ముందే సెలవుతీసుకొని వచ్చి తిరుమలకుంట సర్పంచ్, క్లిష్టమైన 3, 6 వార్డులలో ఆయన ప్రచారం చేసి ప్రజల మనసు గెలుచుకున్నారు. ఆయన అంకిత భావానికి నిదర్శనంగా కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆయన ఎటువంటి పదవి ఆశించకుండా వ్యక్తిగత లాభాన్ని కోరకుండా కాంగ్రెస్ జెండా కోసం పనిచేసే నిస్వార్థ సైనికుడిగా పలువురు ఆయనను అభినందిస్తున్నారు.



# నేడే చివరి అంకం



**7 మండలాలు 168 గ్రామాలు 485 మంది సర్పంచ్ అభ్యర్థులు**

**1,372 పోలింగ్ కేంద్రాలు, 3,369 మంది వార్డు అభ్యర్థులు**

**నేటి ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్**

**ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మూడవ విడత పోలింగ్ కు ఏర్పాటు పూర్తికట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

**ఖమ్మం డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల చివర అంకం నేడు జరగనుంది. ఇప్పటికే రెండు విడతలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు, కల్లూరు ,పెనుబల్లి, సత్తుపల్లి, సింగరేణి, తల్లాడ ,వేంసూర్ ఈ ఏడు మండలాలలో ఈరోజు ఎన్నికలు జరగనున్నాయి.నేటి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భోజనానంతరం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ ఏడు మండలాల పరిధిలో మొత్తం 191 గ్రామాలు ఉండగా వీటిల్లో 22 గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. మరొక గ్రామం పెండింగ్లో ఉంది. మిగిలిన 168 గ్రామాలలో ఎన్నికలు జరుగుతుండగా వీటికి 485 మంది అభ్యర్థులు ఎన్నికల రంగంలో ఉన్నారు.361 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం కాగా, 1372 వార్డులకు గాను 3369 మంది వార్డు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఎన్నికలలో మొత్తం 1372 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు.మూడో విడత ఎన్నికలలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికలు జరిగే గ్రామాలలో 144 సెక్షన్ విధించారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి లేకుండా నిషేధం విధించారు. గొడవలకు దిగే వారిపై కఠినంగా వ్యవహరించనున్నారు. ఫలితాలు వెల్లడి అయిన అనంతరం కూడా మొబైల్ పోలీస్ బృందాలు గ్రామాలలో పర్యటించనున్నాయి. పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ : సింగరేణి మండలం కారేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.మూడవ విడత గ్రామాల్లో పోలింగ్ ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లాలో డిసెంబర్ 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. కేంద్రంలో ఆర్.వో. లు, పోలింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నిక!!లసిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. డిసెంబర్ 17 బుధవారం మూడవ విడతలో జిల్లా లో ఏడు మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సింగరేణి, ఏన్కూర్ పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ సరళిని, బ్యాలెంట్ పేపర్ ను బ్యాలెట్ బాక్స్ లో ఓటర్ల వేసే విధానాన్ని ఖచ్చితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ తొందరపాటు లేకుండా ఆర్ఓ పూర్తి భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షి స్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసిఈవో దీక్షారైనా, మండల ప్రత్యేక అధికారులు రాజేశ్వరి, చందన్ కుమార్, సింగరేణి మండల తహసీల్దార్ రమేష్, యంపిడివో శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికలే లక్ష్యం

**అడిషనల్ డీసీపీ రామానుజం**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

శాంతియుత ఎన్నికలే లక్ష్యంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతలు నిర్వహించాలని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు. ఏన్కూరు మండలం పరిధిలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది విధివిధానాలపై అవగాహన కార్యక్రమం ఏన్కూర్




పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచిం చారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిరక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బం దికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.



## ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి కృషి

**-మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.8500కోట్లు ఆదా చేసిన మహిళలు**

**-నిబంధనలు అతిక్రమించే ప్రైవేటు ట్రావెల్స్‌పై చర్యలు**

**-ఆర్టీసీ ఎం.డీ వై.నాగిరెడ్డి**

**భద్రాచలం,ప్రభాతవార్త :**

ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి కృషి చేస్తామని ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భద్రాచలం టీజీఆర్టీసీ డిపోను సందర్శించారు. ఆర్టీసీ ఆవరణం వద్దకు చేరుకున్న ఎండీ ఆర్టీసీ ఉమ్మడి జిల్లా అధికారులు, డిపో మేనేజర్ పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. డిపో పరిసరాలను పరిశీలించారు. అనంతరం డిపోలో గల రిపేర్ షెడ్‌ను సందర్శించారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ .. భద్రాచలం డిపో వద్ద 84 బస్సులు, అదనంగా 23 బస్సులు నడిపిస్తున్నామని, అదేవిధంగా కొత్తగూడెం, ఖమ్మం, ఇతర రాష్ట్రాల నుంచి కొన్ని వందల బస్సులు భద్రాచలం ఆర్టీసీ డిపో మీదుగా నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలు పొందుతున్నారని, వీరిలో 75 శాతం మహాలక్ష్మి పథకం కింద మహిళలు వినియోగించుకుంటున్నారని, మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలు ఒక రోజుకు రూ.40 లక్షల నుంచి రూ.45లక్షల వరకు ఆదా చేస్తారని, ఇప్పటి వరకు రూ.8500ల కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని తెలియజేశారు. గత రెండు సంవత్సరాలలో 2500ల నూతన బస్సులను కొనుగోలు చేశామని, సెర్ప్‌గ్రూప్‌ల ద్వారా 600ల బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. హైద్రాబాద్ నగరాన్ని కలుపుతూ 800ల ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, అదే తరహాలో రూరల్ ప్రాంతాల్లో కూడా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎన్నికల ఏర్పాటుకు 165 మంది పోలీస్ తో కట్టుదిట్టమైన బందోబస్తు

**ఏసీపి వసుంధర యాదవ్**

**సత్తుపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**



సత్తుపల్లి డివిజన్లో బుధవారం జరగనున్న సర్పంచ్ వార్డ్ నెంబర్ల ఎన్నికల గాను డివిజన్ వ్యాప్తంగా 165 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. ఈ మేరకు డివిజన్ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్దకు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ఓటర్లకు భంగం కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాల్లో కట్టిదిట్టమైన ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణంలో జరిగేటట్టు గ్రామాల్లో శాంతిభద్రతల పర్యవేక్షి ంచడానికి డివిజన్ వ్యాప్తంగా 164 మంది పోలీస్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆమె తెలిపారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి ఒంటిగంట వరకు జరిగే ఈ పోలింగ్, అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సర్పంచి, వార్డు సభ్యుల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా అయ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లుఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా ఈ పోలింగ్ ఏర్పాట్లకు అడిషనల్ డీసీపీ ఒకరు, ఇద్దరూ ఏసీపీలు నలుగురుసిఐలు ,12 మంది, ఎస్ఐ లు, ఏఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు ,పోలీస్ కానిస్టేబుల్ ,హోంగార్డులు, 145 మంది, నియమించారు. వీరితోపాటు స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ 1, స్ట్రైకింగ్ పో ర్సులు నాలుగు, ఏడు రూటు మొబైల్స్, లను ఏర్పాటు చేసినట్లు ఏసిపి వసుందర యాదవ్ తెలిపారు. ఈ మేరకు పోలింగ్ విధి నిర్వహణకు వచ్చిన సిబ్బందికి ఏసిపి వ సుందర యాదవ్ మంగళవారం తగు సూచనలు ఇచ్చారు.

# సింగరేణితో ఏడేళ్ల అనుబంధానికి బాలరాం వీడ్కోలు.

## కార్మికులు, అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ..

. గోదావరిఖని, ప్రభాతవార్త:

.... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో తన ఏడేళ్ల అనుబంధానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ప్రేమపూర్వకంగా వీడ్కోలు పలికారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏడేళ్ల కాలంలో తనపై చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగ సందేశం విడుదల చేశారు.137 ఏళ్ల సింగరేణి ప్రస్థానంలో లక్షలాది మంది కార్మికులు సంస్థ అభివృద్ధికి తమ శ్రమను అంకితం చేశారని పేర్కొన్నారు. అలాంటి సంస్థకు సేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో గొప్ప గౌరవమని చెప్పారు. వివిధ హోదాల్లో పనిచేస్తూ సింగరేణి తల్లి సేవలో భాగస్వామ్యం కావడం తనకు లభించిన అదృష్టమని తెలిపారు.సింగరేణి ఆర్థిక స్థితిగతుల బలోపేతం, కార్మిక సంక్షేమం పెంపుపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 13 దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికే పరిమితమైన సంస్థను విభిన్న రంగాల వైపు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఫలితంగా సింగరేణి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతోందని అన్నారు.ఒడిశాలోని నైనీ బొగ్గు



బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభం, రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం, కర్ణాటకలో బంగారం-రాగి గనుల అన్వేషణ లైసెన్సుల సాధన వంటి చారిత్రక విజయాలను ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రపంచంలోని పలు దేశాల్లో సింగరేణి కార్యకలాపాలు విస్తరించనున్నట్లు తెలిపారు.బొగ్గు రంగంలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించినట్లు చెప్పారు. 5,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. సింగరేణి భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసేలా విజన్ డాక్యుమెంట్ 2030-2047 రూపొందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ విస్తరణకు బాటలు వేయడానికి సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.తన పదవీకాలంలో సింగరేణి గణనీయమైన పురోగతి సాధించిందని వెల్లడించారు. సంస్థ టర్నోవర్ 61.7 శాతం పెరిగి రూ.37 వేల కోట్లకు, స్థూల లాభం 197 శాతం వృద్ధితో రూ.28,456 కోట్లకు, నికర విలువ 186 శాతం పెరిగి రూ.24,100 కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. సంస్థ చరిత్రలోనే అత్యధిక లాభం నమోదుకావడం అందరికీ గర్వకారణమన్నారు.కార్మికుల హృదయాల్లో తనకు లభించిన స్థానం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రమాదాల తగ్గింపు, మహిళా సాధికారత, యువ కార్మికుల్లో ప్రేరణ నింపే కార్యక్రమాలు తనకు సంతృప్తినిచ్చాయని అన్నారు. ఈ విజయాలకు డైరెక్టర్లు, జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమిష్టి కృషే కారణమని స్పష్టం చేశారు.తనకు సీఎండీగా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గానికి, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణతో పాటు ఒడిశా, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల ప్రజాప్రతినిధుల సహకారాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.సింగరేణి ఒక గొప్ప కుటుంబమే కాకుండా అద్భుతమైన పాఠశాల అని పేర్కొన్న బాలరాం, ఇక్కడ పొందిన అనుభవం తన జీవితాంతం తోడుంటుందని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు, గనుల ప్రమాదాలు, బొగ్గు మార్కెట్‌లో పోటీ వంటి సవాళ్లను అధిగమిస్తూ సింగరేణిని ముందుకు నడిపినట్లు చెప్పారు.సింగరేణితో తన ఏడేళ్ల అనుబంధం మరచిపోలేని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతుందని పేర్కొంటూ, సంస్థ అంతర్జాతీయ వేదికపై దేశ పతాకాన్ని ఎగురవేసే రోజు ఎంతో దూరంలో లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. "జై సింగరేణి.. జై తెలంగాణ.. జై హింద్.. జై భారత్" అంటూ ఆయన వీడ్కోలు సందేశాన్ని ముగించారు.

# కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు



కామేపల్లి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో హుండీలను మంగళవారం లెక్కించారు.ఖమ్మం దేవా దాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు రెంటాల సమత పర్యవేక్షణలో కార్యనిర్వ హణ అధికారి నల్లమోతు శేషయ్య సమ క్షంలో హుండీలను లెక్కించారు.రూ: 27,330 వచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్ర మంలో అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ,జూనియర్ అసిస్టెంట్ బి.వర ప్రసాద్, సిబ్బంది,భక్తులు తోటకూరి అప్పయ్య,పి. సైదులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొ న్నారు.

# నెమలిపురిలో బోరుకు మరమ్మతులు



కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం నెమలిపురి గ్రామం లో నూతన సర్పంచ్ భూక్య బలరాం నాయక్,ఉపసర్పంచ్ సిద్దబోయిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్రకుంట లో ఉన్న బోరుకు మంగళవారం మరమ్మతు పనులు నిర్వహించారు.గ్రామస్తులు, రైతుల సౌకర్యార్థం వారు బోరుకు రిపేరు పనులు నిర్వహించారు. సత్యం ఇంటి ప్రక్కన ఉన్న బోరుకు కూడా మరమ్మతు పనులు నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# పింజర మడుగు సర్పంచ్ భా షను అభినందించిన ఎమ్మెల్యే

కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పింజరమడుగు నూతన సర్పంచ్ గుగులోత్ భాష,ఉప సర్పంచ్ వింజం నాగభూషణం లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మంగళవారం అ భినందించారు.ప్రతిష్టాత్మకంగా జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వారు ఘన విజ యం సాధించినందుకు అభినందించారు .శాలువా కప్పి సత్కరించారు.స్వీట్స్ అం దించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ,నాయకులు భూక్య మోహన్ లాల్,వంకాయలపాటి సత్యనారాయణ, నూతన వార్డు సభ్యులు,గ్రామస్తులు,కాం గ్రెస్,సిపిఎం



పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఇన్‌చార్జి సీఎండీగా కృష్ణభాస్కర్ బాధ్యతలు.

గోదావరిఖని ,ప్రభాతవార్త:

.... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇన్‌చార్జి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ నియమితులయ్యారు. ప్రస్తుత ఇన్‌చార్జి సీఎండీ ఎన్. బలరాం డిప్యుటేషన్ గడువు ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణభాస్కర్‌కు ఈ బాధ్యత లను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.కేంద్ర రెవెన్యూ సర్వీసు నుంచి డిప్యుటేషన్‌పై తెలంగాణకు వచ్చిన బలరాం.. సింగరేణి సంస్థలో సంచాలకుడిగా, అనంతరం ఇన్‌చార్జి సీఎండీగా మొత్తం ఆరేళ్ల పాటు సేవలందించారు. ఆయన పదవీకాలంలో సింగరేణి ఆర్థికంగా బలోపేతమవడంతో పాటు విభిన్న రంగాల్లోకి విస్తరించేందుకు కీలక నిర్ణ యాలు తీసుకున్నారని అధికారులు పేర్కొన్నారు. సాధారణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే అధికారులకు ఐదేళ్ల డిప్యుటేషన్ గడువే ఉండగా, బలరాం విషయంలో ఏడాది అదనంగా పొడిగింపు లభించింది. ఆ గడువు ముగియడంతో మరోసారి పొడిగింపు కోరాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం కేం ద్రానికి



తెలియ జేసి నట్లు సమా చారం.ఇక ఇన్‌చార్జి సీఎండీగా బాధ్యత లు స్వీకరిం చిన కృష్ణభాస్క ర్ పరిపాలనా అనుభవంతో పాటు సంస్థా గత నిర్వహణలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన అధికారిగా పేరుగాంచారు. సింగరేణి అభివృద్ధి, కార్మిక సంక్షేమం, భవిష్యత్ ప్రాజెక్టుల అమలుపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. సంస్థను మరింత స్థిరంగా ముందుకు నడిపించే బాధ్యతలు కృష్ణభాస్కర్ భుజాలపైకి వచ్చాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సంయుక్త కార్యదర్శిగా అనంతరాములు

నడిగూడెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ గుండు అనంత రాములు నియమితులయ్యారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు మూడున్నర దశాబ్దాలు రంగారెడ్డి జిల్లాలో కేశేవపల్లి, నడిగూడెం మునగాల మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయ్యారు. గత దశాబ్ద కాలంగా నడిగూడెం మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖకు నియామకమయ్యారు.

ఆయన నియామకం పట్ల నడిగూడెం మండల యూనిట్ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లు రాంబాబు, దండా శ్యామ్ సుందర్ రెడ్డి , నడిగూడెం మండల శాఖ కార్యవర్గానికి అనంత రాములు కృతజ్ఞతలు తెలిపారు.

# పొన్నెకల్లు లో ఒకే కుటుంబంలో ముగ్గురు వార్డు సభ్యులు ఎన్నిక

## ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన తల్లి, కొడుకు, కోడలు ను అభినందించిన గ్రామస్తులు



కామేపల్లి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో ఒకే కుటుంబంలో ముగ్గురు వార్డు సభ్యు లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తల్లి, కొడుకు, కోడలు వార్డు సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది.కూరాకుల కనకమ్మ, కూరాకుల మల్లేష్,కూరాకుల వీర వెంక టలక్ష్మి ఏకగ్రీవంగా వార్డు సభ్యులు ఎన్నిక య్యారు.దీంతో వారిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లభనేని అశోక్, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు మంగళవారం అభినందించారు.